APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | గురువారం | 19 ఫిబ్రవరి 2026 | సంపుటి : 17 | సంచిక : 164 | పేజీలు : 12 | వెల : 5/-



ఇద్దరు మావోల లొంగుబాటు

2 లో..



యాదగిరిగుట్టలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

2 లో..

## దేశ వ్యతిరేక శక్తులతో రాహుల్ మిలాఖత్

- తరచూ వారితో సమావేశం అవుతున్నారు
- విదేశీ పర్యటనల్లో ఇదే జరుగుతోంది
- కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, నీలగిరివార్త : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత , లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ పై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర ఆరోపణలు చేశారు. రాహుల్‌గాంధీకి భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. విదేశీ పర్యటనల సమయంలో విపక్షనేత వేర్పాటువాదులు, మావోయిస్టులు, అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడిదారుడు జార్జిసోరస్ లాంటి వ్యక్తులతో సమావేశమవుతున్నారని అన్నారు. దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపే ఆయన జాతీయ భద్రతకు చాలా ప్రమాదక రమని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. అదేవిధంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి ప్రతిపక్షాలు సిద్ధమవడంపై కూడా



మిగతా 2వ పేజీలో..

## గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం

- నెట్ జీరో స్టేట్‌గా తెలంగాణ
- అందుకే క్యూర్, ప్యూర్, రేర్ విభజన
- పట్టణాభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం
- ముంబయి క్లైమెట్ వీక్ కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి




ముంబయి : గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీకి తాము ప్రోత్సాహిస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణ 30 లక్షలకుపైగా పంప్‌సెట్‌లు, దాదాపు 50లక్షల గృహాలకు ఉచితవిద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిర శక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తున్నామన్నారు. హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్‌జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా తాము కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్‌నిలవబోతుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టంచేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'క్లైమేట్ వీక్'

మిగతా 2వ పేజీలో..

## 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్య సాధనలో కీలకంగా లైఫ్ సైన్సెస్

- దేశ జీడీపీలో మన వాటాను 10 శాతానికి పెంచేందుకే
- తెలంగాణ రైజింగ్ 2047కు శ్రీకారం
- బయో ఏషియా 2026 ముగింపు వేడుకలో మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్, నీలగిరివార్త : తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ పవర్‌హౌస్‌గా మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని, ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో కేవలం రెండేళ్లలోనే రూ. 73,360 కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, లక్ష ఉద్యోగాలను సృష్టించామని వివరించారు. బుధవారం హైటెక్స్ లో 'బయో ఏషియా 2026' సదస్సులో భాగంగా 'తెలంగాణ రైజింగ్ 2047: బిల్డింగ్ ఏ వరల్డ్ క్లాస్ లైఫ్ సైన్సెస్ ఎకో సిస్టం' పేరిట నిర్వహించిన ముగింపు వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతోనే ప్రజలు, నిపుణుల భాగస్వామ్యంతో

మిగతా 2వ పేజీలో..



## విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ

- ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించిన రాష్ట్రపతి
- ముర్ముతో పాటు పాల్గొన్న గవర్నర్, సిఎం, డిప్యూటి సిఎం

2 లో..



## దేశవ్యాప్తంగా 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నిక

- తెలంగాణలో కేఆర్ సురేశ్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీ స్థానాలు ఖాళీ
- మార్చి 16న ఎన్నికల నిర్వహణకు ఈసీ రంగం సిద్ధం

2 లో..

## బాల్క సుమన్ అరెస్ట్ దుర్మార్గం

- కాంగ్రెస్ అక్రమాలను ఎదిరించినందుకు అరెస్టా
- మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు



హైదరాబాద్, నీలగిరివార్త : క్యాతనపల్లిలో కాంగ్రెస్ అప్రజాస్వామిక, అహంకార చర్యలను అడ్డుకున్నందుకు మాజీ శాసనసభ్యులు, దళిత నాయకుడు బాల్క సుమన్‌ను అరెస్టు చేసి నిర్బంధించడాన్ని మాజీ మంత్రి హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. క్యాతన్ పల్లిలో బీఆర్ఎస్ పార్టీకి పూర్తి మెజారిటీ వచ్చినా కూడా కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యాన్ని పరిహసించిన తీరు చూసి యావత్ తెలంగాణ అసహ్యించుకుంటున్నదని అన్నారు. అధికార బలం, పోలీసు బలం, ధన బలంతో చట్టాలను తుంగలో తొక్కడం కాంగ్రెస్ అరాచక వైఖరికి పరాకాష్ట అని దుయ్యబట్టారు. రాష్ట్రమంతా కాంగ్రెస్ మార్కు గూండాగిరి రాజ్యమేలుతున్నది. మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ మురుగు రాజకీయాల వాసన కమ్ముకున్నది. హంగ్ వచ్చిన చోటల్లా ప్రతిపక్ష నాయకులను సంత భేరం చేస్తూ, కిడ్నాపులకు తెగబడుతూ ప్రజా తీర్పును కాలరాస్తున్న తీరుకు నిదర్శనాలు ఎన్నోనని అన్నారు. జనగాంలో దళిత మహిళా కౌన్సిలర్ బీఆర్ఎస్‌కు మద్దతుగా

మిగతా 2వ పేజీలో..



## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్

- 14 రోజుల రిమాండ్ విధింపు
- బిఆర్ఎస్ ఆందోళనతో క్యాతన్‌పల్లిలో తీవ్ర ఉద్రిక్తత

2 లో..

## విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం

- యుద్ధ ప్రాతిపదికన హాస్టల్ భవనాల మరమ్మతులు
- సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో అధికారుల నిరంతర పరిశీలన
- లక్ష కోట్లకు పైగా నిధులతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం
- సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరం జరగాలి
- దేశంలో నే మోడల్ గా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు
- ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్, నీలగిరివార్త : రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని, ఈ రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఎన్ని నిధులైన ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడబోదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మైనారిటీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, రోడ్డు రవాణా, నీటిపారుదల శాఖ, సివిల్ సప్లయిస్, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల బ్జడెట్ సమావేశాలు జరిగాయి. సమావేశాల్లో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్ లతో కలిసి డిప్యూటీ సీఎం ప్రీ బ్జడెట్ సమావేశాలు నిర్వహించారు. మంత్రి అజారుద్దీన్ తో కలిసి మైనార్టీ సంక్షేమ శాఖ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఆలోచించి, నిబద్ధతతో ప్రాధాన్యతను గుర్తించి, ఆదాయం ఖర్చుపై దృష్టి సారించి బ్జడెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. సంక్షేమ శాఖకు సంబంధించి వసతి గృహాలు, గురుకులాల బిల్లులు ఎంత తొందరగా పంపితే అంత తొందరగా క్లియర్ చేస్తామని, వసతి గృహాల భవనాల మరమ్మత్తులు వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా

మిగతా 2వ పేజీలో..



## మీడియా అకాడమీ చైర్మన్ తీరుపై వివాదం

- చైర్మన్ పనితీరుపై చిన్న పత్రికల ఆగ్రహం
- ఎంపానెల్‌మెంట్, అక్రిడేషన్‌లో పారదర్శకతకు డిమాండ్

నీలగిరివార్త, హైదరాబాద్ : హైదరాబాద్ తెలంగాణ మీడియా అకాడమీ పనితీరుపై మీడియా వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. అకాడమీ కేవలం పెద్ద పత్రికలకే ప్రాధాన్యత ఇస్తోందా? చిన్న, ప్రాంతీయ పత్రికల ఎంపానెల్‌మెంట్ విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చూపుతోంది?అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. చిన్న పత్రికల ప్రతినిధులు తమకు సమాన

మిగతా 2వ పేజీలో..

## ప్రారంభమైన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్

- ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించిన డీజీపీ శివధర్ రెడ్డి
- 33 జిల్లాల నుండి 2,532 మంది క్రీడాకారుల భాగస్వామ్యం



హైదరాబాద్, నీలగిరివార్త : తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న '4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్– 2026' సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ క్రీడా జ్యోతిని అందించగా, డీజీపీ దానిని వెలిగించి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని క్రీడాకారులు,

మిగతా 2వ పేజీలో..

## ధరణి దోపిడీపై ఉక్కుపాదం



- తీగలాగితే డొంక కదిలినట్లుగా ధరణి వ్యవహారం
- అక్రమాలపై కఠిన చర్యలు తప్పవు
- కోడ్ ఆడిట్‌కు ఆదేశాలు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి

హైదరాబాద్, నీలగిరివార్త : తీగ లాగితే డొంక కదిలినట్లుగా ధరణి పోర్టల్ వ్యవహారం ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల ఆస్తుల రక్షణకు నిర్మించవలసిన వ్యవస్థనే ఆనాటి ప్రభుత్వంలోని కొంతమంది ప్రముఖులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్నారని మండిపడ్డారు. ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన సంఘటనపై ఉన్నత స్థాయి

మిగతా 2వ పేజీలో..

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

- నగరంలో అర్హుల జాబితా తయారీ
- అసంపూర్తి 2 బిహెచ్‌కె ఇళ్ల పూర్తి
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, నీలగిరివార్త : హైదరాబాద్ జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్ నందు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక , రెండు పడకల గదుల

మిగతా 2వ పేజీలో..

# దేశవ్యాప్తంగా 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నిక

- తెలంగాణలో కేఆర్ సురేశ్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీ స్థానాలు ఖాళీ
- మార్చి 16న ఎన్నికల నిర్వహణకు ఈసీ రంగం సిద్ధం

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** దేశవ్యాప్తంగా 37 రాజ్యసభస్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఖాళీ కాబోతున్న రాజ్యసభ సీట్లకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం పది రాష్ట్రాల్లో సుమారు 37 రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఆ స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నది. ఈ మేరకు ఎన్నికల సంఘం షెడ్యూల్ వివరాలను విడుదల చేసింది.తెలంగాణ నుంచి కేఆర్ సురేశ్ రెడ్డి, డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీ స్థానాలు



ఖాళీ కానున్నాయి. ఏప్రిల్ 9వ తేదీన ఆ ఇద్దరి పదవీకాలం ముగియనున్నది. ఇక మహారాష్ట్ర నుంచి అత్యధికంగా ఏడు మంది రాజ్యసభ ఎంపీలు తమ పదవీకాలాన్ని ఏప్రిల్ 2వ తేదీన పూర్తి చేసుకోనున్నారు. దీంతో ఆ రాష్ట్రానికి చెందిన ఆ ఏడు స్థానాలకు కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. ఒడిశాలో నలుగురు , తమిళనాడులో ఆరుగురు, బెంగాల్‌లో అయిదుగురు, అస్సాంలో ముగ్గురు , బీహార్‌లో అయిదుగురు, చత్తీస్‌ఘడ్, హర్యానాల్లో ఇద్దరేసి, హిమాచల్ ప్రదేశ్‌లో ఒకరి సీటు కోసం ఎన్నికలు నిర్వహించనున్నారు. 37 మంది రాజ్యసభ సభ్యులు ఏప్రిల్‌లో రిటైర్ కానున్నారని, వారి స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఎన్నికల షెడ్యూల్‌కు చెందిన నోటిఫికేషన్ ఫిబ్రవరి 26వ తేదీన రిలీజ్ చేయనున్నారు.మార్చి 5 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. మార్చి 9వ వరకు దరఖాస్తులు విత్‌డ్రా చేసుకోవచ్చు. 16వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు ఓటింగ్ జరుగుతుంది. ఆ రోజే సాయంత్రం 6 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుంది.

# విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ

- ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించిన రాష్ట్రపతి
- ముర్ముతో పాటు పాల్గొన్న గవర్నర్, సిఎం, డిప్యూటి సిఎం

**విశాఖపట్నం, నీలగిరివార్త :**



దేశ తీర ప్రాంత ప్రయోజనాలు కాపాడటంలో నేవీది కీలకపాత్ర అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. సముద్ర వాణిజ్యంలో సైతం నేవీ సుస్థిరత తీసుకొచ్చిందని పేర్కొన్నారు. విశాఖపట్నం తీరం వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ ఆర్) బుధవారం ప్రారంభమయ్యాయి. బుధవారం ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ముతోపాటు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొని.. ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధనా నౌకలు 9 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నారు. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి.

## యాదగిరిగుట్టలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**యాదగిరిగుట్ట, నీలగిరివార్త :** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ మూలవర్యుల అనుమతితో నిజాభిషేకం, విశ్వక్సేనారాధన, జలపూజ,పుట్టమట్టిలో నవధాన్యాలు నాటడంతోపాటు స్వస్తివాచనం వంటి వైదృశ్య కార్యక్రమాలతో బుధవారం బ్రహ్మోత్సవాలకు ఆలయ అర్చకులు, అధికారులు శ్రీకారం చుట్టారు. ఉదయం 10 గంటలకు స్వస్తివాచన ఘట్టాన్ని ప్రారంభించారు. సకల దేవకోటిని ఉత్సవాలకు విచ్చేసి సర్వలోకాలకు క్షేమాన్ని కలిగించమనివేడుకునే కార్యక్రమం పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం జరిపారు. లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ఈ నెల 28 వ తేదీ వరకు జరుగనున్నాయి.

## మీడియా అకాడమీ చైర్మన్ తీరుపై వివాదం

మొదటిపేజీ తరువాయి..

అవకాశాలు కల్పించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ప్రకటనల ఎంపానెల్‌మెంట్, శిక్షణా కార్యక్రమాలు, సంక్షేమ పథకాలలో పెద్ద సంస్థలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదే సమయంలో కొత్త జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుల జారీ విషయంలో స్పష్టత లేకపోవడం, ప్రక్రియ ఆలస్యం కావడం పట్ల కూడా ఆవేదన వ్యక్తమవుతోంది. ఇటీవల అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్‌గా కూడా బాధ్యతలు చేపట్టిన ప్రెస్ అకాడమీ చైర్మన్ , ఆయా పత్రికలను నడుపుతున్న ఎడిటర్లు మరియు అందులో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలంటే ముందుగా ఆ పత్రికలను ఎంపానెల్ చేయాల్సిన అవసరం ఉందని జర్నలిస్టు సంఘాలు గుర్తుచేస్తున్నాయి. ఎంపానెల్‌మెంట్ ప్రక్రియను వేగవంతం చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం శోచనీయమని విమర్శిస్తున్నారు. చిన్న, ప్రాంతీయ పత్రికల అభివృద్ధి లేకుండా మీడియా రంగం సమగ్రంగా ఎదగదని, పెద్ద--చిన్న అనే తేడా లేకుం డా పారదర్శక విధానంతో ఎంపానెల్‌మెంట్ మరియు అక్రిడేషన్ ప్రక్రియలు నిర్వహించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఈ అంశంపై స్పందించి, సమగ్ర విధానాన్ని ప్రకటించాలని మీడియా వర్గాలు కోరుతున్నాయి.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

మొదటిపేజీ తరువాయి..

ఇండ్లపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఇళ్ల మంజూరీలో పారదర్శకతగా వ్యవహరిస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అందించటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎల్ వన్ కింద 4800 మంది అర్హులైన ఇళ్ల స్థలాలు ఉన్న పేదలకు రెండు పడకల గదుల ఇల్లు నిర్మించుటకై నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అలాగే ఎల్ టు (ఒ2) కింద హైదరాబాద్ జిల్లాలో నాలుగు లక్షల ఇరవై రెండు వేలకు పైగా దరఖాస్తులు వివిధ నియోజకవర్గాల నుండి పేద ప్రజలు అందజేశారని మంత్రి వివరించారు. హైదరాబాద్ మహానగరంలో స్థలాలు సేకరించి జీ ప్లస్ 5-10 వరకు ఇందిరమ్మ ఇల్లు చేపట్టే ఆలోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి వివరించారు..

## ధరణి దోపిడీపై ఉక్కుపాదం

మొదటిపేజీ తరువాయి..

కమిటీతో విచారణ జరిపించగా దిగ్భ్రాంతి కరమైన అనేక కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఇది సాధారణ సాంకేతిక లోపం కాదని వ్యవస్థాగతంగా సృష్టించిన లోపాల ఫలితమని స్పష్టం చేశారు. సచివాలయంలోని తన కార్యాలయంలో ఉన్నతస్థాయి కమిటీతో బుధవారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆనాడు ధరణి పోర్టల్ సెక్యూరిటీ ఆడిట్ చేసిన సమయంలో గుర్తించిన లోపాలను సరిదిద్దకుండానే అంతా సవ్యంగానే ఉన్నట్లుగా నివేదిక ఇచ్చారని అలాగే మానవ ప్రమేయంతో తప్పులు చేసే విధంగా పోర్టల్ ను రూపొందించారని , భూముల లావాదేవీలకు సంబంధించి అనుమానాస్పదంగా ఉన్న భూముల సమాచారం లభించకుండా లాగిన్‌లు డిలిట్ చేశారని, అత్యంత రహస్యంగా ఉండవలసిన లాగిన్ వివరాలు లేకుండా పోయాయని ఉన్నత స్థాయి కమిటీ విచారణలో ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని తెలిపారు.

## ప్రారంభమైన రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్

మొదటిపేజీ తరువాయి..

అధికారులు కలిసి ఆలపించగా మైదానమంతా రాష్ట్ర స్ఫూర్తితో మారుమోగింది. పోలీస్ లాంఛనాల మధ్య డీజీపీ గన్ ఫైర్ చేసి, గాలిలోకి బెలూన్లు ఎగురవేసి పోటీలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా డీజీపీ డీజీపీ బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. ముందుగా కార్యక్రమానికి హాజరైన వారందరినీ అభినందించారు. ఇటీవల రాష్ట్రంలో గ్లోబల్ సమ్మిట్, అంతర్జాతీయ ఫుట్‌బాల్ మ్యాచ్‌లు, గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల బందోబస్తు మరియు సమ్మక్క-సారక్క జాతర వంటి కీలక బాధ్యతలను పోలీసులు అత్యంత నిబద్ధతతో నిర్వహించారని కొనియాడారు. పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉన్నప్పటికీ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందన్నారు. పోలీసులు వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. క్రీడలు మనలోని నాయకత్వ లక్షణాలను తట్టి లేపడం తో పాటు టీమ్ స్పిరిట్, ఐకమత్యాన్ని పెంచుతాయన్నారు.

# దేశ వ్యతిరేక శక్తులతో రాహుల్ మిలాఖత్

మొదటిపేజీ తరువాయి..

రిజిజు మాట్లాడారు. ప్రతిపక్షాలపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ నేతలు, ముఖ్యంగా రాహుల్‌గాంధీ వారి వ్యాఖ్యలతో చర్చలకు అంతరాయం కలిగిస్తారని అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడూ ఆయనలాంటి ప్రతిపక్ష నేతను చూడలేదని రిజిజు విమర్శించారు. పార్లమెంట్ సమావేశాలు జరగనీయకూడదనే ఉద్దేశంతో కాగితాలు విసిరేయడం, నినాదాలు చేస్తూ వాకౌట్ చేయడం వంటి చిన్న పిల్లల చర్యలు చేస్తుంటారని అసహనం వ్యక్తంచేశారు. రాహుల్‌గాంధీ ఇలా సభకు అంతరాయం కలిగించడంవల్ల ప్రజల సమస్యల గురించి మాట్లాడాలనుకునే వారికి అవకాశం దక్కట్లేదని చెప్పారు. అమెరికా ప్రభుత్వానికి భారత్ తలొగ్గిందని, జాతీయ ప్రయోజనాలతో రాజీ పడుతోందని ఇటీవల లోక్‌సభలో రాహుల్ ఆరోపించారు. అయితే రాహుల్ తన వ్యాఖ్యలతో దేశాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని బీజేపీ పార్లమెంట్ సభ్యుడు నిషికాంత్ దూబే విమర్శించారు. ఫిబ్రవరి 12న లోక్‌సభలో రాహుల్‌కు వ్యతిరేకంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాహుల్ పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరారు. ఈ నేపథ్యంలో



రాహుల్‌పై కిరణ్ రిజిజు తాజా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. నియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఏఐ నమూనాలపై పనిచేస్తోన్న సంస్థల్లో సర్వం కూడా ఒకటి. ఈ సంస్థ ఇప్పటికే సర్వం అక్షర్ , సర్వం స్టూడియో సారస్ వీ3 ని తీసుకువచ్చింది.

# గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం

మొదటిపేజీ తరువాయి..

సదస్సులో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో దేశంలోని పట్టణాలు, నగరాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణ మైన విధానాలపై ముఖ్యమంత్రి తెలంగాణ దృక్పథాన్ని వివరించారు. దేశ పట్టణాభివృద్ధికి సంబంధించిన సదస్సులో మాట్లాడడం తనకు సంతోషంగా ఉందన్నారు. 2047 లక్ష్యాన్ని అర్థం చేసుకోవాలంటే 1947 నుంచి భారత అభివృద్ధి ప్రయాణాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వాతంత్యం÷-ర అనంతరం తొలి నాలుగు దశాబ్దాల్లో దేశంలో ప్రధాన ప్రాధాన్యతలు విద్యా వ్యవస్థ, నీటిపారుదల రంగాలేనని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నుంచి ఐఐటి,ఐఐటెం,ఐఐఎస్‌సి వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. విద్యుత్, సాగునీటికి భారీ ఆనకట్టలను నిర్మించి రైతుల పొలాలను నీటితో అనుసంధానించామని తెలిపారు. 1990 నాటికి భారత్ ఆహార కొరత నుంచి ఆహార భద్రత సాధించిందని చెప్పారు. దీంతో ప్రజల జీవిత కాలం పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోని ఇంజినీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమంగా గుర్తింపు పొందే విధంగా అభివృద్ధి సాధించిందని వివరించారు. 1991 నుంచి 2020 వరకు లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ సంస్కరణలతో భారత్ సేవా రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదిగిందని సీఎం వివరించారు. టెలికాం , సాఫ్ట్ వేర్ విప్లవంతో పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ సాధ్యమైందని అన్నారు. భారత



నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ కేంద్రాల్లో విజయాలు సాధించారని తెలిపారు. 1991 తర్వాత గ్లోబల్ సాఫ్ట్ వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్‌ను ఎంచుకున్నాయని అన్నారు. అందుకే ప్రపంచంలో అత్యధిక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు మన దేశంలో ఉన్నాయన్నారు. అయితే, ఈ టెక్ పురోగతిలో తయారీ రంగం ఎక్కువగా అవకాశాలు కోల్పోయినట్లు అభిప్రాయపడ్డారు. కోవిడ్ అనంతరం ప్రభుత్వాల దృష్టికోణం మారిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం అభివృద్ధి వ్యూహంలో తయారీ రంగం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిరత్వం కీలకంగా మారాయని అన్నారు. ఏ ఆర్థిక వ్యవస్థకైనా విద్యుత్ ఉత్పాదక వనరులే అసలైన కరెన్సీ అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, వినియోగం అభివృద్ధికి కొలమానంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర జీడీపీని 200 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడం లక్ష్యమని తెలిపారు.

# బాల్క సుమన్ అరెస్ట్ దుర్మార్గం

మొదటిపేజీ తరువాయి..

చెయ్యి ఎత్తితే రిటర్నింగ్ ఆఫీసర్ సాక్షిగా కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని సమాజం కళ్లారా చూసిందని వెల్లడించారు. తమ కళ్ళెదుట ఒక దళిత మహిళా నాయకురాలిపై కాంగ్రెస్ నాయకులు దాడికి తెగబడితే అధికారులు, పోలీసులు కళ్లప్పగించి చోద్యం చూశారే తప్ప అడ్డుకోలేదని అన్నారు. ఒక్క క్యాతనపల్లే కాదు తొర్రూరు, జనగాం, ఇబ్రహీంపట్నం, జహీరాబాద్ సహా హంగ్ వచ్చిన ప్రతి చోటా ప్రజా తీర్పును గౌరవించకుండా చైర్మన్ పీఠాలను అడ్డదారుల్లో దక్కించుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో భూములను కబ్జా చేసినట్లే, రాజకీయ పీఠాలను కూడా కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. బాల్క సుమన్ ను భేషరతుగా విడుదల చేయాలని, ప్రజాస్వామిక వాతావరణంలో క్యాతన్ పల్లి చైర్మన్ ఎన్నిక జరిగేలా బాధ్యత వహించాలని ఎన్నికల కమిషన్ ను డిమాండ్ చేశారు.



# మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్

**మంచిర్యాల, నీలగిరివార్త :** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మంత్రి వివేక్ కాన్వాయ్‌పై దాడి కేసులో మాజీ ఎమ్మెల్యేను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పెద్దఎత్తున బాల్క సుమన్ ఇంట్లోకి వెళ్లిన పోలీసులు.. అరెస్ట్‌కు సహకరించాలని కోరారు. ఇందుకు మాజీ ఎమ్మెల్యే ససేమిరా అనడంతో బలవంతంగా ఆయనను అరెస్ట్ చేసి పోలీస్ వ్యాన్‌లో తరలించారు. అయితే బాల్క సుమన్‌ను అరెస్ట్ చేసేందుకు వచ్చిన పోలీసులను బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. కార్యకర్తల ఆందోళనల మధ్యే సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. వైద్య పరీక్షల నిమిత్తం ఆయనను ఆస్పత్రికి తరలించారు. దీంతో క్యాతనపల్లిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా మంగళవారం ఘర్షణలు చోటుచేసుకున్నాయి. మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌పై బీఆర్ఎస్ కార్యకర్తలు రాళ్లు రువ్వారని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో బాల్క సుమన్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలపై క్యాతనపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో మాజీ ఎమ్మెల్యేను అరెస్ట్ చేసేందుకు పోలీసులు భారీగా తరలివచ్చారు. ఆయన నివాసం చుట్టూ వందలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకుని అరెస్టును అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు, కార్యకర్తల మధ్య తోపులాట, ఉద్రిక్తత నెలకొంది.



# కీలకంగా లైఫ్ సైన్సెస్

మొదటిపేజీ తరువాయి..

'తెలంగాణ రైజింగ్ 2047'కు శ్రీకారం చుట్టామన్నారు. 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలనే లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషించేలా లైఫ్ సైన్సెస్ రంగం ఎకో సిస్టంను మరింత బలోపేతం చేసేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నా మన్నారు. అందులో భాగంగానే.... తెలంగాణ నెక్ట్స్ - జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ తెలంగాణ లైఫ్ సైన్సెస్ స్కూల్, 1బయో ఇంక్యూబేటర్, జీనోమ్ వ్యాలీ విస్తరణ, ఫార్మా విలేజెస్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ ను మరింత బలోపేతం చేసేందుకుప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ భాగస్వామ్యం, నైపుణ్యం కలిగిన మానవ వనరుల తయారీకి శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 2,000కు పైగా లైఫ్ సైన్సెస్ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, జాతీయ ఫార్మా ఉత్పత్తుల్లో మూడో వంతు, ఎగుమతుల్లో అయిదో వంతు వాటా తెలంగాణదే కావడం మనకు గర్వకారణమన్నారు. ఈ ఏడాది సదస్సులో సనోఫీ, ఒపెల్లా , వ్యాక్సిండో యానిమల్ హెల్త్, ట్రెడెన్స్, ఆర్ఎక్స్ ప్రొపె÷-లలెంట్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు ముందుకొచ్చాయన్నారు. బ్రిటన్, న్యూజిలాండ్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, జపాన్, యూకే తదితర దేశాల నిపుణులతో లైఫ్ సైన్సెస్ రంగంలో రాబోయే రోజుల్లో ఎదురయ్యే సవాళ్లు, అనుసరించాల్సిన వ్యూహాలపై నిర్వహించిన ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశాలు తెలంగాణ బ్రాండ్ ను మరింత విశ్వవ్యాప్తం అయ్యేందుకు దోహదం చేస్తాయన్నారు. 'బయో ఎకానమీ' రంగంలో మూడో అతిపెద్ద శక్తిగా ఎదగడానికి భారత్ కు ఉన్న అవకాశాలు, తెలంగాణ పాత్రపై చర్చించి... ప్రత్యేక కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసేందుకు వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌తో కలిసి ప్రత్యేక చర్చా కార్యక్రమాలు నిర్వహించామన్నారు.

## విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి..

ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్ని వర్గాల విద్యార్థులు ఉమ్మడి కుటుంబంలా కలిసిపోవడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. విద్యార్థులు, టీచింగ్ స్టాఫ్ కు బయోమెట్రిక్ విధానం లేకపోతే వెంటనే అమలులోకి తీసుకురావాలని వాటిని కంట్రోల్ రూమ్‌కు అనుసంధానంచేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.వసతి గృహాలు, రెసిడెన్షియల్ బిల్డింగ్ ల పైన సోలార్ పవర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తో సమావేశమై ఏర్పాటు చేసుకోవాలని కరెంటు భారంలేకుండా చేసుకోవడమే కాదు,సోలార్ ద్వారా ఆదాయం సృష్టించుకోవచ్చని తెలిపారు. వసతి గృహాలు, సంక్షేమ హాస్టళ్లకు డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచాం కొత్త మెనూ అమల్లోకి తీసుకు వచ్చాం, వసతి గృహాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం వి నేపథ్యంలో జిల్లా అధికారులు,రాష్ట్రస్థాయి అధికారులు వసతి గృహాలను సందర్శించి అన్ని విషయాలను పరిశీలించాలని వీలైతే ఒక రోజు రాత్రి అక్కడే బస చేయాలని గతంలోనే ఆదేశించాం, ఆ పక్రియ ఎంత మేరకు కొనసాగుతుందో సెక్రటరీలు ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా పర్యవేక్షణ జరపాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వసతి గృహాల అధ్యలను క్లియర్ చేస్తున్నామని తెలిపారు. హాస్టల్ బిల్డింగుల మరమ్మతు బిల్లులు ఉంటే వెంటనే పంపాలని వెనువెంటనే క్లియర్ చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.

## ఇద్దరు మావోల లొంగుబాటు

**పాడేరు :** ఛత్తీస్‌గఢ్‌లోని మాడేరియా డివిజన్ కమిటీకి చెందిన ఇద్దరు మావోయిస్టులు ఆంధ్ర పోలీసుల ఎదుట లొంగిపోయారు. బుధవారం అల్లూరి జిల్లా ఎస్పీ అమితి బర్దార్ ఎదుట వీరు స్వచ్ఛందంగా లొంగిపోయారు. అనంతరం జిల్లా ఎస్పీ బర్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, పునరావాస పథకాలను పూర్తిగా వినియోగించుకుని గౌరవప్రదమైన, శాంతియుత జీవితం గడపాలని లొంగిపోయిన మావోయిస్టులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వ ప్రాయోజిత శిక్షణ కార్యక్రమాల ద్వారా నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని వారికి సూచించారు. అలాగే ఇతర మావోయిస్టులు సైతం సమీప పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛందంగా లొంగిపోవాలన్నారు. అలా కాకుంటే కుటుంబ సభ్యుల ద్వారా.. నేరుగా సీనియర్ పోలీస్ అధికారులను సంప్రదించాలని మావోయిస్టులకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఇద్దరు మావోయిస్టుల్లో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారని తెలిపారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

## వ్యాపార దిగ్గజం మొగిలిపల్లి శంకరయ్య కన్నుమూత: కామారెడ్డి వ్యాపార రంగానికి తీరని లోటు.

నీలగిరివార్త జిల్లా ప్రతినిధి



వ్యాపార రంగంలో విలువలకు మారుపేరుగా, అజాతశత్రువుగా గుర్తింపు పొందిన సీనియర్ వైశ్య నాయకులు, కామారెడ్డి గంజి వర్తక సంఘం మాజీ అధ్యక్షులు మొగిలిపల్లి శంకరయ్య తుదిశ్వాస విడిచారు. ఆయన మరణం స్థానిక వ్యాపార వర్గాల్లోనూ, వైశ్య సమాజంలోనూ తీవ్ర విషాదాన్ని నింపింది.విలువల బాటలో ప్రస్థానంకేవలం లాభమే కాకుండా, తోటి వ్యాపారుల శ్రేయస్సే లక్ష్యంగా శంకరయ్య పనిచేశారు. గంజి వర్తక సంఘం అధ్యక్షుడిగా ఆయన హయాంలో మార్కెట్ అభివృద్ధికి వేసిన పునాదులు నేటికీ ఆదర్శప్రాయం. ఎంతటి సమస్యనైనా వివాదాలకు తావులేకుండా పరిష్కరించే ఆయన శైలి అందరి ప్రశంసలు అందుకుంది.సేవా గుణం – నిరాడంబరతఆర్య వైశ్య సంఘం బలోపేతానికి, పేద వైశ్యులకు అండగా నిలవడంలో ఆయన ఎప్పుడూ ముందుండేవారు. సౌమ్యత, అంకితభావం, నిరాడంబరత ఆయన వ్యక్తిత్వానికి ఆభరణాలుగా నిలిచాయి. "మనుషులు దూరమైనా వారు చేసిన సేవలు, చూపిన మార్గం ఎప్పటికీ సజీవంగా ఉంటాయి."౧ శంకరయ్య వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని సామాజిక సేవలో ఉన్న ఆయన కుమారుడు మొగిలిపల్లి భూమేష్కు, వారి కుటుంబ సభ్యులకు పలువురు ప్రముఖులు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కామారెడ్డి ఒక మహోన్నత నాయకుడిని కోల్పోయిందని వ్యాపార ప్రముఖులు నివాళులర్పించారు.

## ఎగ్జిబిషన్ వద్ద బాలుడితో బిక్షాటన చేయిస్తున్న తల్లిదండ్రులకు కౌన్సెలింగ్

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాల మేరకు
- పాఠశాలకు పంపించాలని సూచన
- జిల్లా సంక్షేమ శాఖ అధికారులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఎగ్జిబిషన్ వద్ద భిక్షాటన చేస్తున్న బాలుడిని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాల మేరకు గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఎదుట జిల్లా సంక్షేమ శాఖ అధికారులు హాజరు పరిచారు. వేములవాడ పట్టణంలోని ఎగ్జిబిషన్ వద్ద మంగళవారం రాత్రి ఓ బాలుడు గాంధీజీ వేషధారణలో భిక్షాటన చేస్తున్నట్లు చైల్డ్ హెల్ప్ లైన్ కు సమాచారం వచ్చింది. వెంటనే స్పందించిన జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం మిషన్ వాత్సల్య టీం, చైల్డ్ హెల్ప్ లైన్ టీం ని పంపించారు అంజయ్య వారు బాలుని రెస్క్యూ చేసి బాలల సంక్షేమ సమితి వారి ఆదేశాల ప్రకారము బాలుని పాఠశాలకు పంపించడానికి అతడి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేసి అప్పగించారు. మరోసారి భిక్షాటన కు పంపించినట్లయితే తల్లిదండ్రులపై జువైనల్ జస్టిస్ యాక్ట్ ప్రకారము కేసు నమోదు చేస్తామని జిల్లా సంక్షేమ అధికారి పీ. లక్ష్మీరాజం హెచ్చరించారు.






## అవినీతి ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధం

**- కామారెడ్డి లో కెవిఆర్ వర్సెస్ షబ్బీర్ అలీ**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

అవినీతి ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధం,మా ఎమ్మెల్యే రమణ రెడ్డి ని తీసుకురావడానికి మేం సిద్ధం, మీ షబ్బీర్ అలీ ని తీసుకురావడానికి మీరు సిద్ధమా స్థలం, సమయం మీరే చెప్పండి,షబ్బీర్ అలీ పై మా నాయకుడు రమణన్న చేసిన ఆరోపణలు నిరూపించడానికి మేం సిద్ధం ప్రజల మధ్య ఉన్న నాయకుడు మా రమణన్న డబ్బుల కోసమే రాజకీయం చేసే నాయకుడు షబ్బీర్ అలీ2028 లో రమణన్న పై పోటీ చేసి గెలిచే సత్తా షబ్బీర్ అలీకి ఉందాబీజేపీ నాయకులు నిన్న కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి షబ్బీర్ అలీ పై మీడియా సమావేశంలో చేసిన ఆరోపణలపై నిన్న కొంత మంది కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించి ఇష్టం వచ్చినట్టు మాట్లాడిన తీరుపై నేడు బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ నాయకులు, కౌన్సిలర్ లు మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ కనీసం కౌన్సిలర్ గా గెలవలేని నాయకులు సైతం ఎమ్మెల్యే ని విమర్శించడం శోచనీయం అని, అవినీతి చరిత్ర కలిగిన వారు అవినీతి మచ్చ లేని మా నాయకుడిపై ఆరోపణ చేయటం సిగ్గు చేటు అని అన్నారు. కాటిపల్లి వెంకట రమణ రెడ్డి శాసన సభ్యునిగా ఎన్నికైన



తర్వాత అనేక అభివృద్ధి పనులకు అంకురార్పణ చేశారని, షబ్బీర్ అలీ కొబ్బరి కాయ కొట్టడం తప్ప ఏమైనా చేశారా అని ప్రశ్నించారు. అవినీతి ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధం అని, మా ఎమ్మెల్యే రమణ రెడ్డి ని తీసుకురావడానికి మేం సిద్ధం అని, మీ షబ్బీర్ అలీ ని తీసుకురావడానికి మీరు సిద్ధమా అని సవాలు విసిరారు. స్థలం, సమయం మీరే చెప్పండి. షబ్బీర్ అలీ పై మా నాయకుడు రమణన్న చేసిన ఆరోపణలు నిరూపించడానికి మేం సిద్ధం అని అన్నారు. ప్రజల మధ్య ఉన్న నాయకుడు మా రమణన్నఅని డబ్బుల కోసమే రాజకీయం చేసే నాయకుడు షబ్బీర్ అలీ అని హితవు పలికారు. 2028 లో రమణన్న పై పోటీ చేసి గెలిచే సత్తా షబ్బీర్ అలీ కి ఉందా అని అన్నారు.

## "బీసీ రిజర్వేషన్లపై సర్కార్ తీరును ఎండగట్టిన బీసీ సాధికారిత సంఘం నేత పొలాస నరేందర్"

- 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి
- నిధులు రద్దవుతాయనే సాకుతో 2 కోట్ల మంది బీసీలకు అన్యాయం చేయడం అన్యాయం- కామారెడ్డి బీసీ డిక్లరేషన్ను ప్రభుత్వం అమలు చేయాల్సిందే- రిజర్వేషన్లు తేకుండా పరిషత్ ఎన్నికలు జరిపితే ఉద్యమం తప్పదు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ల హామీని ప్రభుత్వం వెంటనే నిలబెట్టుకోవాలని బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జ్ పొలాస నరేందర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా స్థానిక ఎన్నికలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మాట ఇచ్చి, నేడు ఆ హామీని ప్రభుత్వం తుంగలో తొక్కడం భావ్యం కాదన్నారు. గత ఏడాది మార్చి 17న ఉభయ సభల్లో బిల్ నెంబర్ 3, 4లను ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపారని, కేంద్రం మెడలు వంచైనా రిజర్వేషన్లు సాధిస్తామని చెప్పిన ప్రభుత్వం.. నేడు ఆ మాట విస్మరించి రిజర్వేషన్లు లేకుండానే ఎన్నికలకు వెళ్లడం అన్యాయమని మండిపడ్డారు. కేంద్ర 15వ ఆర్థిక సంఘం నిధులు (పంచాయతీలకు రూ. 2,450 కోట్లు, మున్సిపాలిటీలకు రూ. 500 కోట్లు, పరిషత్‌లకు రూ. 498 కోట్లు) ఆగిపోతాయన్న కుంటిసాకుతో రిజర్వేషన్లు లేకుండా ఎన్నికలు నిర్వహించడం ద్వారా రాష్ట్రంలోని 2 కోట్ల మంది బీసీలకు అన్యాయం చేస్తున్నారని నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంతో రాజకీయ పోరాటం చేసి, అవసరమైతే కోర్టుల్లో న్యాయపోరాటం చేసి రిజర్వేషన్లు సాధించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. బీసీలకు రాజ్యాంగబద్ధంగా అందాల్సిన వాటా అమలు అయ్యేంత వరకు స్థానిక ఎన్నికలు జరపవద్దని, ఒకవేళ మొండిగా ముందుకెళ్తే బీసీల పోరాటం ఉవ్వెత్తున



ఎగసి పడుతుందని ఆయన హెచ్చరించారు.

## వేములవాడలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు ఫైర్ క్యాంప్ లో ఎమ్మెల్యేతో కలిసి క్రీడాకారుల జోష్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం బుధవారం రాత్రి క్రీడాకారుల సందడితో వెలిగిపోయింది. సిరిసిల్ల, కరీంనగర్ వాలీబాల్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 8వ రాష్ట్ర స్థాయి యూత్ (యువతీ, యువకుల) వాలీబాల్ పోటీలు ఇక్కడ అత్యంత ఉత్సాహంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్యాంప్ ఫైర్ కార్యక్రమంలో 10 జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులు తమ క్రీడా స్ఫూర్తిని చాటుతూ స్టెప్పులతో హోరెత్తించారు.క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వయంగా వారితో కలిసి చిందులు వేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పగలు మైదానంలో నువ్వా-నేనా అన్నట్లు తలపడిన క్రీడాకారులు, రాత్రి వేళ సంగీతానికి అనుగుణంగా డ్యాన్సులు చేస్తూ ఫుల్ జోష్‌లో కనిపించారు. ఎమ్మెల్యే రాకతో క్రీడాకారుల్లో మరింత ఉత్సాహం నెలకొనగా, కళాశాల మైదానం ఒక్కసారిగా పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమంలో వాలీబాల్ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









## వేములవాడ ఎమ్మెల్యేపై చల్మెడ ఫైర్ రెండున్నర ఏళ్లుగా ఏం చేశారో చెప్పాలని డిమాండ్



- అభివృద్ధి బిఆర్ఎస్‌ది.. విమర్శలు మీవా?లక్ష్మీనరసింహారావు ధ్వజం!

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. స్థానిక ఎమ్మెల్యే తీరుపై బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ఎండగట్టారు. ప్రతిసారి పెండింగ్‌లో ఉన్న పనులను గాడిలో పెడుతున్నామని చెబుతున్నారే తప్ప, గత రెండున్నర ఏళ్లుగా మీరు కొత్తగా సాధించిన అభివృద్ధి ఏంటో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాజన్న దేవాలయ అభివృద్ధి కోసం రూ.150 కోట్లు వెచ్చించామని చెబుతున్న మాటల్లో వాస్తవమెంత అని చల్మెడ ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఎంత నిధులు ఖర్చు చేశారో భక్తులకు వివరించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపై ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే వేములవాడ రూపురేఖలు మారాయని గుర్తు చేస్తూ.. గుడి చెరువులో 35 ఎకరాల భూమి సేకరణ, 100 పడకల ఆసుపత్రి నిర్మాణం, గుడి చెరువు కట్ట సుందరీకరణ వంటి పనులన్నీ తమ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని స్పష్టం చేశారు. అలాగే మిడ్ మానేరు నుండి గుడి



చెరువులోకి కొత్త పైపులైన్ వేసి నీటి సమస్యను తీర్చిన ఘనత కూడా బిఆర్ఎస్ దేనని ఆయన గుర్తు చేశారు.రాజకీయ అంశాల ప్రస్తావిస్తూ.. సొంత పార్టీలో గెలిచిన వారికి కాకుండా, బిఆర్ఎస్ నుండి వెళ్లిన వారికి వైస్ ఛైర్మన్ పదవి ఎందుకు కట్టబెట్టారో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులకు అభినందనలు తెలుపుతూనే, తమపై అనవసర విమర్శలు చేయడం మానుకుని నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని ఎమ్మెల్యేకు చల్మెడ హితవు పలికారు ఇచ్చట టిఆర్ఎస్ నూతన కౌన్సిలర్లు రామతీర్థపు మాధవి రాజు వెంగళ అనిత శ్రీకాంత్ వాసాల శ్రీనివాస్ సీనియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్ కౌన్సిలర్లు అభ్యర్థులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిర్రా రవీందర్ యాదవ్

- కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలతో కూడిన సైకత శిల్పం చిత్రపటం అధినేతకు అందజేత..
- సైకత శిల్పం ఏర్పాటుపై కేసీఆర్ హర్షం వ్యక్తం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి శేరిలింగంపల్లి యువ నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కెసిఆర్ జన్మదినం సందర్భంగా ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో ఆయనను ప్రత్యేకంగా కలిసిన చిర్రా రవీందర్ యాదవ్.. హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కెసిఆర్ కి జన్మదినం సందర్భంగా పూరీ తీరానా చిర్రా రవీందర్ యాదవ్ ఏర్పాటు చేసిన జన్మదిన సైకత శిల్పం వీడియోను చూయించారు. సైకత శిల్పం బాగుంది అని చిర్రా రవీందర్ యాదవ్ ను కెసిఆర్ ప్రశంసించారు . శేరిలింగంపల్లిలో, రాష్ట్ర వ్యాప్తంగా రవీందర్ యాదవ్ చేస్తున్న పార్టీ కార్యక్రమాలు బావున్నాయి అని కితాబు ఇచ్చారు. అనంతరం కెసిఆర్ కి చిర్రా రవీందర్ యాదవ్ సైకత శిల్పంతో కూడిన ప్రతిమను అందించారు. పూరీ తీరాన గీసిన సైకత శిల్పం చిత్రంను చూసిన కెసిఆర్ బాగుంది అంటూ మెచ్చుకున్నారు. కెసిఆర్ జన్మదినం సందర్భంగా.. ఒడిశా రాష్ట్రంలోని పూరీ తీరంలో గులాబీ అధినేత సైకత శిల్పం ను చిర్రా రవీందర్ యాదవ్ ఏర్పాటు చేయించారు. అక్కడ జన్మదిన వేడుకలను నిర్వహించారు. అలాగే శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను నిర్వహించడంపై చిర్రా రవీందర్ యాదవ్ పై కేసీఆర్ ప్రశంసలు




కురిపించారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. కెసిఆర్ ముమ్మాటికీ తెలంగాణ జాతిపిత అని స్పష్టం చేశారు. కెసిఆర్ నాయకత్వంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గ దర్శకంలో గ్రేటర్ హైదరాబాద్ లో వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగర వేస్తామని ఆయన ధీమా ను వ్యక్తం చేశారు.

# షాద్ నగర్ మున్సిపాలిటీ చైర్మన్గా నూతనంగా ఎన్నికైన అగనూరు బసవేశ్వరప్పకు ఘన సన్మానం - శుభాకాంక్షల వెల్లువ

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్ 18/02/2026**

షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ పదవిని చేపట్టిన అగనూరు బసవేశ్వరప్పను బుధవారం సామాజిక కార్యకర్త నీల రవీందర్ మరియు గంతల శివరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక శు భాకాంక్షలు తెలియజేశారు.అభివృద్ధిపై ఆకాంక్ష: షాద్‌నగర్ పట్టణ అభివృద్ధిలో అగనూరు బసవేశ్వరప్ప తనదైన ముద్ర వేస్తారని, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నీల రవీందర్ మరియు గంతల శివరాజు మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.అందరి సహకారంతో షాద్‌నగర్‌ను ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని బసవేశ్వరప్ప అన్నారు.

# హఫీజ్ పేట్ డివిజన్ లో ఘనంగా కేసీఆర్ జన్మ దిన వేడుకలు, విద్యార్థులకి పరీక్షా సామాగ్రి పంపిణీ

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి తెలంగాణ జాతిపిత తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ 72వ జన్మదిన పురస్కరించుకొని నిమ్మల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో హఫీజ్ పెట్ డివిజన్ మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రానున్న రోజుల్లో ఫైనల్ ఎగ్జామ్స్ కి ఉపయోగపడేలా స్టూడెంట్స్ ఎగ్జామ్స్ ప్యాడ్స్ , స్టేషనరీ ఐటమ్స్ పంపిణీ చేయడం జరిగింది. అలాగే సాయంత్రం హఫీజ్‌పేట డివిజన్ ప్రజయ్ సిటీలో కేసీఆర్ 72వ జన్మదినం పురస్కరించుకొని కాలనీ బి ఆర్ ఎస్ ప్రెసిడెంట్ సంపత్ ఆధ్వర్యంలో హఫీజ్‌పేట డివిజన్ సీనియర్ నాయకులు నిమ్మల రామకృష్ణ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కటింగ్ చేశారు. కాలనీవాసులకు స్నాక్స్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి, గోపరాజు శ్రీనివాస్ రావు, శేఖర్ గౌడ్, జమీర్ , సలీం, సంతోష్ , శ్రీనివాస్, మహారాజ్, రాజు, నదీమ్, విజయ్, మసూద్, వికాస్ ,ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.



# పోరాడి సాధించుకున్న తెలంగాణలో

- పాలమూరు జిల్లాకు అడగడుగునా అన్యాయమే..
- సదస్సులో ప్రొఫెసర్ హరగోపాల్..
- లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మిస్తేనే వలసలు ఆగుతాయి

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

షాద్ నగర్:ముఖ్యంగా సాగు త్రాగునీటి విషయంలో పాలమూరు జిల్లాకు అడుగ డుగునా న్యాయమే జరుగుతుందని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంలోని పెన్షనర్ భవన్ లో ఏర్పాటు చేసిన లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం ఎందుకు చేపట్టడం లేదు అని సదస్సులో ఆయన ప్రసంగించారు పాలమూరు జిల్లా మీది నుండి కృష్ణానది ప్రవహిస్తున్న జిల్లాకు సాగునీరు త్రాగునీరు మాత్రం అందడం లేదనీ రాజకీయ నాయకులు ప్రతి ఎన్నికలలో కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రాష్ట్రం ఏర్పడ్డాక పాల మూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మిస్తా మని చెప్పిన వాళ్లే కానీ ఇప్పటివరకు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్లు నిర్మాణం చేపట్ట లేదనీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించా లని ఇప్పటివరకు ఎన్నో సార్లు పాలమూరు ఆధ్యయన వేదిక ఎన్నోసార్లు రకరకాల నిరసన కార్యక్రమాలు పాదయాత్రలు మంత్రులకు డిప్యూటీ సీఎంకు సైతం మెమోరండాలు అందజేయడం జరిగిందనీ అయినా ఆ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టడం లేదనిగత ప్రభుత్వ హయాంలో కూడా డిజైన్లు మార్చారే తప్ప లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టలేదనీ ఆ తర్వాత అధికారంలోకి వస్తె లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపడతామని



చెప్పిన కాంగ్రెస్ నేతలు కూడా ఇప్పటివరకు పనులు చేపట్టడం లేదనీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం పై ప్రజలు గట్టిగా పోరాడితే తప్ప నీళ్ళ కరువు ఏర్పడే పరిస్థితి ఉందినీ ఇప్పటికే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నుండి కాలువల ద్వారా నల్గొండకు నీళ్లు తరలించే ప్రయత్నం జరుగుతుందని దీనిపై ప్రజలు చైతన్యవంతంగా పోరాడా లని పిలుపునిచ్చారు లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మిస్తే తప్ప వలసలు ఆగవని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్థిక శాస్త్రవేత్త డి.నరసింహారెడ్డి పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహకార దర్శి తిరుమలయ్య రవీంద్రనాథ్ అర్జున ప్ప,టీజీ. శ్రీనివాస్ మందారం నరసింహులు తదితరులు పాల్గొన్నారు..

# బూర్గుల రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

ప్రకృతి వ్యవసాయంతోనే భూసార రక్షణ, ఆరోగ్యకరమైన దిగుబడులు సాధ్యమవుతాయని మండల వ్యవసాయ అధికారి నిషాంత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని బూర్గుల రైతు వేదికలో కేంద్ర ప్రభుత్వ పథకమైన నేషనల్ మిషన్ ఫర్ నేచురల్ ఫార్మింగ్ (చీవీచీఫ్) ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ ఆయన మాట్లాడుతూ... ఈ పథకం కింద బూర్గుల గ్రామంలో మొదటి విడతగా 125 మంది రైతులను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. రసాయన ఎరువులు, పురుగు మందులకు స్వస్తి పలికి.. దేశీ ఆవు పేడ, మూత్రం ఆధారంగా తయారుచేసే జీవామృతం, ఘనజీవామృతం, బీజామృతం వంటి సహజ పద్ధతులను అవలంబించాలని సూచించారు. పెట్టుబడి ఖర్చు తగ్గి రైతులకు నికర లాభం పెరుగుతుందన్నారు.నేల సారవంతం కావడంతో పాటు నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని, పర్యావరణ కాలుష్యం తగ్గి, వినియోగదారులకు విషరహితమైన ఆరోగ్యకరమైన ఆహారం అందుతుందన్నారు. ఈ సదస్సులో రైతులకు పంటల నిర్వహణ, ప్రకృతి పద్ధతుల్లో పురుగుల నివారణ, ప్రభుత్వం అందించే సబ్సిడీలు, శిక్షణా కార్యక్రమాలపై ఆయన రైతులకు సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఏఈఓ లు రాంబాబు, తేజ్ కుమార్, రిసోర్స్ పర్సన్లు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.




# సదాశివపేట 21వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ ఎం.డి. వాజిద్ విజయం పట్ల హర్షం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

సదాశివపేట 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్గా గెలుపొందిన సోదరులు ఎం.డి. వాజిద్ ను హఫీజ్‌పేటలో కలిసి శాలువా తో సత్కరించి అభినందనలు తెలిపిన రవీందర్ సాగర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎం.డి. వాజిద్ విజయం సదాశివపేట పట్టణ అభివృద్ధికి నూతన దిశానిర్దేశం అవుతుందని ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శకంగా, నిబద్ధతతో ప్రజాసేవలో ముందుకు సాగాలని కోరుకుంటున్నాము అని ఆయన విజయం ప్రజా సేవకు శ్రీకారం కావాలని, ప్రతి అడుగు ప్రజల మన్ననలు పొందాలని ఆశిస్తూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

- బిజెపి నేత గుండె గణేష్ ముదిరాజ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

హైందవ స్వరాజ్య స్థాపకుడు, పరాక్రమశాలి మహావీరుడుఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిద్దాం అని ,వీరత్వం, ధైర్యం, దేశభక్తికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడిని స్మరించు కుంటూ నేడు నిర్వహించబడుతున్న ఈ జయంతి వేడుకల సందర్భంగా మియాపూర్ న్యూ కాలనీ నుండి ఉదయం 10 గంటలకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్మీయక్రమం కు కుటుంబ సభ్యులు, స్నేహితులతో సహా విచ్చేసి కార్యక్రమాన్ని విజ యవంతం చేయవలసిందిగా బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.



# మున్సిపల్ చైర్పర్సన్ ని ఘనంగా సన్మానం చేసిన యోగ సభ్యులు

**తాండూరు, పిబ్రవరి 18 నీలగిరి వార్త:**

తాండూర్ మున్సిపల్ చైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి ని పతంజలి యోగ సమితి సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. నూతనంగా ఎన్నికైన చైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి ని బుధవారం యోగ సమితి అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లక్ష్మన్, గౌరవ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సలహా దారు శ్రీనివాస్, కోశాధికారి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, యోగ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



చైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి ని సన్మానం చేస్తున్న యోగ సభ్యులు



# సాయి అలేఖ్య 30 వసంతాల వార్షికోత్సవం రైతుకు వందనం

- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి నీలగిరి వార్త**

శ్రీ సాయి అలేఖ్య 30 వసంతాల వార్షికోత్సవం రైతుకు వందనం జై కిసాన్ కార్యక్రమం 9,000 మందితో ఎల్బీ స్టేడియంలో 28/2/26 రోజున సాయంత్రం 6 గంటలకు రైతుకు వందనం బృంద నృత్యం ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డు కోసం ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ టి పి సి సి వైస్ ప్రెసిడెంట్,కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ బ్రోచర్ ఆవిష్కరణ చేశారు. నేను సైతం రైతుకు వందనం అనే కార్యక్రమానికి మీరందరూ కూడా మేము సైతం అంటూ రైతులను ప్రోత్సహిద్దాం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి అలేఖ్య వ్యవస్థాపకులు అరుణ, అశోక్, సాయి అలేఖ్య మెంబర్స్ సాయి, తులసి లు పాల్గొన్నారు.




# మరణించిన ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన అట్టేపల్లి రామప్రభు

- ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న ఏ.ఆర్.పి టీమ్, ఆటో యూనియన్ సభ్యులు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్ డివిజన్ బాలాజీ నగర్ నివాసి ఆటో డ్రైవర్ షేక్ ముజాహిద్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఖర్చుల నిమిత్తం స్థానిక నేత అట్టేపల్లి రామప్రభు 15,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో అట్టేపల్లి రామప్రభు తో పాటు శేర్లింగంపల్లి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఫెరోజ్,11000 రూపాయలు అందజేసినారు.రాజశేఖర్, బాబు గౌడ్, రవి, ఫిరోజ్, హనీఫ్, వాహిద్, సత్యనారాయణ, దేవ్ రాజు, వెంకటస్వామి, ఏ ఆర్ పి, ఆటో డ్రైవర్స్ బృందం తదితరులు పాల్గొని మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కష్ట సమయంలో ఆదుకున్న అట్టే పల్లి రామప్రభు కి ముజాహిద్ తండ్రి,కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రతి విద్యార్థి ఇష్టంతో చదవాలి

## - ఎంఈఓ నాగేశ్వరరావు

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

ప్రతి విద్యార్థి ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కొండమల్లేపల్లి ఏం ఈ ఓ నాగేశ్వరరావు నాయక్ తెలిపారు. బుధవారం కొండమల్లేపల్లి మరియు చింతకుంట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో క్రాంతి జూనియర్ డిగ్రీ కళాశాల యాజమాన్యం వారు పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బిట్ బ్యాంక్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏం ఈ ఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే విజయం సాధిస్తారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు జానర్ధన్ రెడ్డి, యాదగిరి, సురేష్, చింతపల్లి పాఠశాల ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, లింగయ్య, శ్రీ క్రాంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గుంటోజు అంజనేయులు, బానియర్ కళాశాల ప్రిన్సిపల్ అశోక్, పురుషోత్తం గౌడ్, గోవర్ధన్ రెడ్డి, ఆంజనేయులు, వినోద్, నాగయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.




# ఎల్ఐసీ భవన నిర్మాణానికి భూమి కేటాయింపునకు కృషి

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు...
- మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి.......- ఎల్ఐసీ ఏజెంట్ల సంక్షేమానికి అండగా ఉంటాం....
- డివిజన్ అధ్యక్షులు పి. రామస్వామి....

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 18**

మునగాల:కోదాడ పట్టణంలో ఎల్ఐసీ భవన నిర్మాణానికి ప్రభుత్వ భూమిని కేటాయించే విధంగా రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు,మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరిలు హామీఇచ్చారు. కోదాడలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏజెంట్ల సమైక్య భవనం (లియాఫీ) 8వ వార్షికోత్సవం, అలాగే ఎల్ఐసీ కార్యాలయం ప్రారంభించి 40 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కోదాడ లియాఫీ అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. నాలుగు దశాబ్దాలుగా కోదాడ ప్రాంత ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న ఎల్ఐసి కార్యాలయానికి సొంత భవన నిర్మాణానికి ప్రభుత్వం నుంచి స్థలం కేటాయించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.అనంతరం లియాఫీ డివిజన్ అధ్యక్షులు పి. రామస్వామి మాట్లాడుతూ ఎల్ఐసీ సంస్థ అభివృద్ధిలో ఏజెంట్లు వెన్నెముకలా పనిచేస్తున్నారని, అయితే వారి సమస్యల పట్ల యాజమాన్యం సరైన రీతిలో స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెంట్ల సంక్షేమం మరియు వారి



సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కోదాడ లియాఫీ అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి, డివిజన్ సెక్రెటరీ సునీల్ కుమార్, కోశాధికారి రమణారెడ్డి, జోనల్ లీడర్ కొప్పోజు సూర్యనారాయణ, సెక్రటరీ మల్లేష్, కోశాధికారి వీరయ్య, బ్రాంచ్ మేనేజర్ రమేష్ రెడ్డి, ఏబిఎం రాము, పోతుగంటి వెంకటాద్రి, డివో సైదా, సైదులు, విజయశంకర్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పరిధిలో డయాలసిస్ సెంటర్ ను సందర్శించిన ఉస్మానియా వైద్య బృందం

- అనంతరం రోగులను పరిశీలన

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ ఫిబ్రవరి18/**

మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ పరిధిలోని డయాలసిస్ సెంటర్లో హైదరాబాద్ ఉస్మానియా నెఫ్రాలజిస్ట్ డాక్టర్ ఆనంద్, డాక్టర్ సాయి రుతిక్ పేషెంట్లను చెకప్ చేసి, డయాలసిస్ ముందు తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపి, సుమారుగా 60 మంది పేషెంట్లను చెకప్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపరెంటెంట్ రంగయ్య, డయాలసిస్ కేంద్రం ఇంచార్జి పాల్వయి రాంబాబు, క్లస్టర్ మేనేజర్ అఖిల్ పాషా, ఆరోగ్యశ్రీ క్లస్టర్ సందీప్, డీఈవోలు, షకీల్, షఫీ, టెక్నీషియన్లు, పాండు, శోభన్, అలేఖ్య, శిరీష, మణికంఠ, మధు, మంజు, వేణు, శివ, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# యూరియా పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

- యాప్ అమలును తక్షణమే ఎత్తివేయాలి. రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయాలి.
- బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గనాయకులు సుంకరి అజయ్ కుమార్

**మునగాలప్రతినిధి నీలగిరి వార్త: ఫిబ్రవరి 18**

రాష్ట్ర రైతాంగానికి సరిపడే యూరియా పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ నాయకులు మాజీ జెడ్పిటిసి సుంకరి అజయ్ కుమార్, అన్నారు, గురువారం మండల కేంద్రం లోని స్థానిక సొసైటీ గోదాముకు తాళం వేసి రైతులతో నిరసన వ్యక్తం చేశారు,ఆయన మాట్లాడుతూ,ప్రస్తుత వేసవి సీజన్లో రైతాంగానికి కావాల్సిన యురియాని పంపిణీ చేయకుండా నూతనంగా యాప్ ద్వారా బుక్ చేసుకున్న రైతులకు మాత్రమే యూరియా పంపిణీ చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ సరికొత్త నిర్ణయంతో క్షేత్రస్థాయిలో రైతాంగం ప్రతినిత్యం అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు, రైతులు తమ పంట పొలాలను వదిలిపెట్టి రెండు కట్టల యూరియా కోసం ఎరువుల షాపులు,సొసైటీల చుట్టూ తిరుగుతూ హరిగోసలు పడుతున్నారని కావున తక్షణమే యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసిన వారికి మాత్రమే



యూరియా కట్టలు అందిస్తామనే రాష్ట్ర ప్రభుత్వ సరికొత్త నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలన్నారు , పట్టాదారు పాసుపుస్తకంతో సంబంధం లేకుండా పంట పండించే ప్రతి రైతు భూమికి ఎలాంటి షరతులు లేకుండా సరిపడా పాత పద్ధతిలో యూరియా పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలోరైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనగిరి విజయ్ కుమార్ నాగ లక్ష్మి దంపతుల పెళ్లి రోజు వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య ప్రముఖులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణం లోని ప్రముఖ వ్యాపారులు బోనగిరి విజయ్ కుమార్ నాగలక్ష్మి దంపతుల 31 వ పెళ్లిరోజు సందర్భంగా సంతోష్ మాత దేవస్థానం కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు వారి నివాసానికి వెళ్లి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. బోనగిరి విజయకుమార్ నాగలక్ష్మి దంపతులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషి మాత దేవాలయ కమిటీ అధ్యక్షులు బ్రహ్మాండపల్లి మురళి మాట్లాడుతూ బోనగిరి విజయకుమార్ నాగ లక్ష్మి దంపతులు ఇటువంటి పెళ్లి రోజులు వేడుకల్ని మరిన్ని జరుపుకోవాలని, సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆ సంతోషిమాత ఆశీస్సులు వారిపై వుండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పబ్బా ప్రకాష్, నరేంద్రుణి విద్యాసాగర్, గోపారపు రాజు, సుమన్ వెంకన్న, రాచకొండ శ్రీనివాస్,కొత్త మల్లికార్జున్, బజ్జూరి శ్రీనివాస్, గుడిపాటి రమేష్ , వినోద్, తెరటపల్లి సతీష్, బెజగం ఫణి, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలి

- పాల గ్రామ ఉపసర్పంచ్ తుమ్మ సతీష్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 18**

మునగాల:మునగాల మండలం రేపాల గ్రామంలోఅంగన్వాడి గ్రామంలో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని రేపాల గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ తమ్మ సతీష్ అన్నారు,బుధవారం గ్రామంలోని అంగనవాడి స్కూల్ కి వెళ్లి భోజనాన్ని పరిశీలించి అంగన్వాడిటీచర్ రాజేశ్వరి, ఆయమ్మ ప్రమీల,తో మాట్లాడి పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలనిఅన్నారు.ఈసందర్భంగా స్కూల్ టీచర్ రాజేశ్వరి మాట్లాడుతూ ,పిల్లలకు నాణ్యమైన భోజనం అందిస్తావని నాణ్యమైన విద్య కూడా అందిస్తామనిఅన్నారు.పిల్లలు ఆడుకోవడానికి ఆట వస్తువులు పలకలు బలపాలు కలర్ పెన్సిల్లు అందించాలని ఉపసర్పంచ్ తుమ్మ సతీష్ కి విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా ఉపసర్పంచ్ తుమ్మ సతీష్,మాట్లాడుతూ,పిల్లలకు ఆట వస్తువులు పలకలు బలపాలు పెన్సిల్లు ఇతర సామాగ్రి అందించడానికి మంచి మనసున్న దాతలు ముందుకు వస్తున్నారు, త్వరలోనేస్కూల్ కి పిల్లలకి కావలసిన వస్తువులన్నీ తీసుకొస్తామని ఆయన హామీ ఇవ్వడం జరిగింది.



# అమరారపు శ్రీనివాస్‌ను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 18**

మునగాల:ఇటీవల ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదానికి గురైన జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు అమరారపు శ్రీనివాస్‌ను సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య పరామర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం కోదాడలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న శ్రీనివాస్,ను బుధవారం నరసయ్య స్వయంగా కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు చేపట్టిన నరసయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ పరామర్శలో కాంగ్రెస్ నాయకులు గంధం యాదగిరి,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.





# రైతులకు ఇచ్చినహామీని అమలుపరిచిన సర్పంచ్ కుంచం ఇందిరా నరసయ్య

- డొంక ను రహదారిగా సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించిన సర్పంచ్“ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 18**

మునగాల:మండలపరిధిలోని నర్సింహులగూడెం, గ్రామంలో గత కొన్నాళ్ళు గా ముత్యాలమ్మ బావి డొంక కు రహదారికి ఇరువైపులా కంప చెట్లు, వాగు ఉండడంతో అటువైపు వెళ్ళే రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఎన్నికల వేళ సర్పంచ్ కుంచం ఇందిరా నర్సయ్య,లు డొంక రహదారిని తన స్వంత నిధులతో మరమ్మతులు చేయిస్తానని హామీ ఇవ్వడంతో, ఈ మేరకు రహదారికి మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు.దీంతో రైతులు,గ్రామస్థుల హర్షంవ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ సీతారాములు,వార్డు సభ్యులు, రైతులు గ్రామస్థులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా విద్యార్థి ప్రతిభ

- విద్యార్థికి ట్రోఫీ అందజేస్తున్న జెడి వెంకట్ నర్సమ్మ

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

హైదరాబాద్ దోమలగూడ లోని వ్యాయామ విద్యా కళాశాలలో జరిగిన దివ్యాంగ విద్యార్థుల రాష్ట్రస్థాయి పోటీల్లో సూర్యాపేట జిల్లా అపూర్వ దివ్యాంగుల రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థి ప్రతిభ చాటాడు. రాష్ట్రస్థాయిలో కే కుమార్ షాట్ పుట్ మరియు 50 మీటర్స్ రన్నింగ్ ద్వితీయ బహుమతులు గెలుపొందాడు. జెడి వెంకటనర్సమ్మ ట్రోపిని అ అందజేశారు. అపూర్వ పాఠశాల కరస్పాండెంట్ సరిత మరియు విద్యాశాఖ ఐ ఇ కోఆర్డినేటర్రాంబాబు, మరియు సూర్యాపేట జిల్లా ఎల్ ఇ ఆర్ టి లు,స్పెషల్ ఎడ్యుకేటర్లు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందించారు

**మున్సిపల్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలియజేసిన విద్యార్థులు**

సూర్యాపేట అపూర్వ బదిరుల పాఠశాల విద్యార్థులు సూర్యాపేట మున్సిపాలిటీ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సరిత, మదనాచారి, సిబ్బంది పాల్గొన్నారు.





# వ్యవసాయ యాంత్రీకరణతో అధిక ఉత్పత్తులు





-నేనావత్ బాలు నాయక్

- 1కోటి 16లక్షల రూపాయల సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు పంపిణి

దేవరకొండ నీలగిరి వార్త

ఆధునిక వ్యవసాయ పనిముట్లను అందు కొని అధిక దిగుబడులు పండించేందుకు రైతులు సన్నద్ధం కావాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని రైతులకు సబ్సిడీ పైన మంజూరైన వివిధ రకాల వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి స్వయంగా పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయంలో వ్యవసాయ యాంత్రీకరణ కీలకపాత్ర పోషిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు అందిస్తుందని,ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ రంగంలో సాంప్రదాయ పద్ధతులతో వ్యవసాయం చేయడం మూలంగా తక్కువ దిగుబడితోపాటు అధిక ఖర్చు మూలంగా రైతు నష్టపోతున్నారని తెలిపారు.కృత్రిమ మేదస్సు ద్వారా తయారైన యంత్రాలు వాడకం ద్వారా సాగు వ్యయం తగ్గడంతో పాటు ఉత్పత్తుల పెరుగుతున్నాయని తెలిపారు. ప్రతి యంత్ర పరికరం పై ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా దేవరకొండ డివిజన్ కి 1759 పనిముట్లు గాను 1కోటి 16 లక్షల రూపాయల సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తారని అన్నారు. అదేవిధంగా త్వరలో రాష్ట్ర ప్రభుత్వం తరపున గ్రామానికి ఒక్క వాలంటరీ నియమించాలని ప్రభుత్వం యోచిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడిఏ శ్రీలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, ఏవో ఓలు రవి కుమార్, రహేన, లక్ప్రతి, యాదగిరి, రాజు, శ్రావణ కుమారి, రావుల పాండు, డిప్యూటీ చైర్మన్ జువేరియా తబస్సుం,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పిఏసిఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మరుపాకల అరుణ సురేష్ గౌడ్,కౌన్సిలర్లు హన్మంత్ సాయిచంద్ర గౌడ్, అజయ్ , యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండ శ్రీ శ్రీ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి(తేరు) రథోత్సవం

దేవరకొండ నీలగిరి వార్త

భక్తులకు కోరిన కోరికలు తీర్చే దేవాలయంగా ప్రసిద్ధికెక్కిన ముదిగొండ శ్రీశ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంగా ప్రసిద్ధికి ఎక్కిందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం జాతర పురస్కరించుకొని రథోత్సవం నిర్వహించగా రథాన్ని లాగి దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులచే ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చిన్నతనం నుండి జాతరకు వస్తున్నారని స్వామివారి నీ కొలిచిన వారికి కొంగుబంగారంగా కోరికలు తీర్చే దేవాలయంగా ప్రసిద్ధికెక్కిందని తెలిపారు. దేవాలయంలో పుట్టు గుండం ఎంతో ప్రాస్త్యస్యం కలదని తెలిపారు. అశేష భక్తజనం నడుమ రథాన్ని లాగారు. వందలాదిగా భక్తులు రథాన్ని వీక్షించి దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మార్చాల ఫణీంద్ర శర్మ ,శ్రీనివాస శర్మ ,సర్పంచ్ కసిరెడ్డి సునీత వెంకట్ రెడ్డి, మల్లిపెద్ది లక్ష్మీనారాయణ, తుమ్మలపల్లి రవికాంత్ రెడ్డి నీలమ్మ, అనుపాటి లక్ష్మయ్య, దుబ్బ చరణ్, ఉప సర్పంచ్ బోదాసు రాములు, నర్ర బాలు , కోర్ర కిషన్, లచ్చిరాం, బాబు రామ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# గంధ మల్ల రిజర్వాయర్ భూ బాధితులకు చెక్కుల పంపిణీ

(నీలగిరి వార్త యాదాద్రి భువనగిరి)

గంధ మల్ల రిజర్వాయర్ కోసం భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కింద చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరం జిల్లా కలెక్టర్ హనుమంత రావు, అదనపు కలెక్టర్ భాస్కరరావు, తో కలసి 412 మంది రైతులకు ఎకరానికి 24 లక్షల 50 వేల చొప్పున 87 ఎకరాలకు 22 కోట్ల 80 లక్షల 58 వేలు గంధ మల్ల బండ్ పోర్షన్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు . ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ గంధ మల్ల రిజర్వాయర్ కోసం రైతులు భూములు ఇవ్వడం వలన ఎనిమిది మండలాలలో50 వేల ఎకరాలకు నీరు అందుతుందని తెలిపారు. భూములు కోల్పోయిన రైతులు బాధపడకుండా ఉండేందుకు రిజర్వాయర్ కట్టిన తర్వాత ఉపాధి కోసం, వారి కుటుంబాలకు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని అన్నారు. భూ సేకరణ విషయంలో రైతుకు ఇంత పెద్ద మొత్తాన్ని ఇప్పించిన ఘనత కలెక్టర్, అదనపు కలెక్టర్ దే అని అన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లడుతూ గంధమల్ల రిజర్వాయర్ కోసం భూములు ఇచ్చిన రైతుల కోసం చెక్ లను పంపిణి చేయడం జరిగిందని,




ఈ పరిహారం తో రైతులకు ఆర్థిక భరోసా కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ఇరిగేషన్ యస్ ఈ రవీందర్, ఈ ఈ రఘునాధ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ,, తుర్కపల్లి ఎమ్మార్వో జలకుమారి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఫేర్వెల్ డే

- ముఖ్యఅతిథిగా హాజరైన చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు

దేవరకొండ నీలగిరి వార్త

ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్యసాధనలో పోటీ ప్రపంచాన్ని జయించాలని దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అన్నారు. దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఫేర్వెల్ డే కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి అయిన మున్సిపల్ చైర్ పర్సన్ ను ప్రిన్సిపల్ రమేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ మళ్లీ తిరిగి రాదని కాలేజీ రోజులలో తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఉన్నత చదువులకు వెళ్లే విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను చేరేంతవరకు విశ్రమించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఎం జె ఎఫ్ గాజుల రాజేష్ హాజరై విద్యార్థులకు లాప్టాప్ ను అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ప్రెసిడెంట్ ఇడం రాములు శ్రీనివాస్ రఘురాములు, శ్యామ్ సన్, చంద్రమౌళి, వెంకటేశ్వర్లు, రాపోలు సుదర్శన్ ,ఉప్పల బాలరాజ్ ,గడ్డం శ్రీను , బత్తుల సాయిలు, శ్రీదేవి, పార్థసారథి, నరసింహ, శ్రీను, నవత, రాజు, వెంకటేశ్వర్లు, నాసర్ ,అమీనా, పర్వీన్, మహేందర్ ,మదన్, సైదులు, జయప్రకాష్, మాకం సువర్ణ ,గుర్రం విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.




# బ్యాంకులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి పాటుపడాలి

- బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ హనుమంతరావు

(నీలగిరి వార్త యాదాద్రి భువనగిరి బ్యూరో)

యాదాద్రి భువనగిరి జిల్లాలో బ్యాంకులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు, సూచించారు. బుధవారం మినీ మీటింగ్ హాల్ లో జిల్లా కలెక్టర్ మరియు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (ఐజజ)/ఐూ=జ సమావేశం నిర్వహించారు.సమావేశంలో వివిధ ప్రభుత్వ పథకాల అమలు, 202526 ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ 2025 వరకు సాధించిన ప్రగతిపై సమీక్షించారు. 202526 సంవత్సరానికి గాను ̃6717.56 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు ̃5966.30 కోట్ల రుణాలు మంజూరు చేయబడినట్లు ఎల్‌డిఎం శివ రామ కృష్ణ తెలిపారు. ఇది వార్షిక ప్రణాళికలో 88.82 శాతం సాధనగా పేర్కొన్నారు. ప్రాధాన్యతా రంగానికి ̃5392.22 కోట్ల రుణ ప్రణాళిక లో ̃4219.15 కోట్ల రుణాలు మంజూరు చేయబడినట్లు తెలిపారు. ఇది 78.25 శాతం సాధన. గ్రామీణాభివృద్ధి శాఖ మరియు బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు ̃611.18 కోట్ల ప్రణాళికగా గాను ̃502.97 కోట్ల రుణాలు మంజూరు చేయగా, 82.3 శాతం సాధన నమోదైందని . అదేవిధంగా, వీజూహీూ ద్వారా ̃104.08 కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగింది.కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీఎంఈజీపీ,పీఎం విశ్వకర్మ ,పీఎం స్వనిది , జన సురక్ష పథకాల వంటి పథకాల లక్ష్యాలను బ్యాంకులు సమయానికి పూర్తి చేయాలని సూచించారు.కార్యక్రమం అనంతరం రాబోయే 202627 సంవత్సరానికి నాబార్డ్ రూపొందించిన పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ (ూఔూ) కరదీపికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. నాబార్డు ప్రతి జిల్లాకు ప్రతి సంవత్సరం పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ సిద్ధం చేస్తుంది. ప్రాధాన్యతా రంగంలో జిల్లాలో అందుబాటులో ఉన్న భౌతిక మరియు ఆర్థిక సామర్థ్యాలను అంచనా వేసి, దాని ఆధారంగా లీడ్ బ్యాంక్ వార్షిక జిల్లా క్రెడిట్ ప్లాన్ (ఐజూ) రూపొందిస్తుంది. యాదాద్రి భువనగిరి జిల్లాకు సంబంధించిన 202627 పీఎల్‌పీ ప్రకారం, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు (మీవీజు) కోసం ̃1182.52 కోట్లు, విద్యా రుణాలకు ̃22.57 కోట్లు, గృహ రుణాలకు ̃90.34 కోట్లు మరియు ఇతర ప్రాధాన్యతా రంగాలకు ̃28.58 కోట్లు కలిపి మొత్తం ప్రాధాన్యతా రంగానికి ̃6337.71 కోట్ల ఆర్థిక అవకాశాన్ని నాబార్డ్ అంచనా వేసింది.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,జిల్లా పరిశ్రమల శాఖ జీఎం రవీందర్, =దీ× ఏజీఎం లక్ష్మీ శ్రావ్య, నాబార్డ్ డీడీఎం రవీందర్, వీజూహీూ డీఎంసీ రమేష్, ఎల్‌డిఎం శ్రీ కె. శివ రామ కృష్ణ, వివిధ బ్యాంకుల ప్రతినిధులు మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# డైమండ్ జువెల్లర్స్ నందు ఎస్ డబ్ల్యు ఎ డైమండ్ ప్రదర్శన

- ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

నీలగిరి వార్త. సూర్యాపేట:-

సూర్యాపేట పట్టణం లోని డైమండ్ జువెల్లర్స్ నందు గిన్నిస్ రికార్డు పొందిన ఎస్ డబ్ల్యు ఎ డైమండ్ ను ప్రదర్శించిన సందర్భంగా సూర్యాపేట మున్సిపాలిటీ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది బుధవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ ప్రజలకు అందుబాటు ధరలో బంగారు ఆభరణాలు విక్రయించి వినియోగదారుల మన్ననలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షఫి వుల్లా, కౌన్సిలర్ లు కొండపల్లి దిలీప్ రెడ్డి, జ్యోతి కరుణాకర్, నాగులపాటి వాసు, బైరబోయిన శ్రీనివాస్, ఫరూక్,బండారు పద్మ, షోరూం నిర్వాహకులు తెడ్ల పురుషోత్తం, పొలిశెట్టి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, రాచకొండ శ్రీనివాస్, సిటి యూనియన్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# ఎమ్మెల్యే ను కలిసిన కాంగ్రెస్ యువ నేత

- దోర్నాల భరద్వాజ్ నేత

గట్టుప్పల్, నీలగిరి వార్త ప్రతినిధి, ఫిబ్రవరి 18:

గట్టుప్పల్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దోర్నాల భరద్వాజ్ నేత తన పుట్టినరోజు సందర్భంగా బుధవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని కలసిన ఆయన వారి నివాసంలో కేకు కటింగ్ చేసి ఎంఎల్ఏ ఆశీర్వాదం తీసుకున్నారు.పలువురు నాయకులు యువకులు జన్మదిన శుభాకాంక్షలు వారికి తెలియజేశారు.కలిసిన వారిలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రెసిడెంట్ మేకల ప్రమోద్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రామకృష్ణ యాదవ్, దోర్నాల శ్రవణ్, నామని రాజశేఖర్, పెదగాని నరేందర్, పున్న శివ,చిలువేరు వేణు, మొద్దు నవీన్, మాధగని దామోదర్,కమ్మం రాంబాబు, ఎర్ర కుమార్ తదితరులు ఉన్నారు.



# ఘనంగా భోగ్ బండార్

- ఐదవ వార్డ్ కౌన్సిలర్ ధరావత్ విజయచక్రునాయక్ ఆధ్వర్యంలో

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వస్త్రం తండాలో ఐదవ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ ధరావత్ విజయ చక్రు నాయక్ ఆధ్వర్యంలో బుధవారం బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా భోగ్ బండార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హింస, మద్యపానం, ధూమఫానానికి వ్యతిరేకంగా హిందూ ధర్మం గురించి బంజారాలను చైతన్య పరిచారని ఆయన సేవలను కొనియాడారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అనంతరం వార్డులో సేవా లాల్ ధర్మ ప్రచార సమితి రధయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధరావత్ శివరాం నాయక్, సేవ్యా నాయక్, భాను నాయక్, ముని నాయక్, రాము నాయక్, వినోద్ నాయక్, అశోక్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు పదవీ బాధ్యత ప్రమాణ స్వీకారానికి తరలి రావాలి

- ప్రమాణ స్వీకారానికి పద్మశాలి సమాజం భారీగా తరలి రావాలి

- పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ నేత

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ ప్రమాణ స్వీకారం బాధ్యతలు తీసుకుంటున్న సందర్భంగా ఉదయం 10 ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి పద్మశాలి సమాజం పెద్ద ఎత్తున హాజరుకావాలని పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ నేత ఒక ప్రకటనలో తెలిపారు. మార్కెట్ యార్డ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి ఉదయం 11:30 నిమిషములకు (ప్రమాణ స్వీకారం) పదవి బాధ్యతలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. 20 ఏళ్లు తరువాత వచ్చిన అవకాశం పట్ల పట్టణ పద్మశాలి మహిళా సంఘం, పట్టణ పద్మశాలి యువజన, సంఘం పోప సంఘు, నాయకులు భారీ ఎత్తున తరలిరావాలని కోరారు.

# కొమ్మాలగుట్ట ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గీసుగొండ మండలం కొమ్మాలగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఫిబ్రవరి 23 నుంచి మార్చి 09 వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా, అటవీ, పర్యావరణ, దేవాదాయధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖకి బ్రహ్మోత్సవాలకు హాజరుకావలసిందిగా అధికారిక ఆహ్వానం అందజేశారు. ఈ మేరకు ఆలయ అర్చకులు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని మంత్రి గారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆహ్వానించారు. ఈ సందర్భంగా అర్చకులు మంత్రి గారికి వేద ఆశీర్వచనం చేసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ గారు మాట్లాడుతూ, కొమ్మాలగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, భక్తులకు అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బ్రహ్మోత్సవాలు భక్తుల సహకారంతో ఘనంగా, నిర్వహించాలని ఆకాంక్షించారు.

# మద్నూర్ మండలంలో రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**

జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు, కార్మెల్ హై స్కూల్ లో రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల నివారణపై బుధవారం విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ మనోజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్లు (ఏఎంవిఐ) వాని. మహమ్మద్ రఫీ, కె. ఉదయ్ కుమార్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ ఏఎంవిఐ మాట్లాడుతూ.. "ప్రతి ఒక్క విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలి. నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి" అని సూచించారు. కె. ఉదయ్ కుమార్ ఏఎంవిఐ రాహ్ వీర్ స్కీమ్ మరియు గుడ్ సమారిటన్ చట్టం గురించి తెలిపారు. అలాగే యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థులకు రోడ్డు భద్రత నియమావళిపై కరపత్రాలు పంపిణీ చేశారు.




# గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు అద్వర్యంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి నీలగిరి వార్త**



గురువారం ఉదయం 09:00 గంటలకు 121(248) డివిజన్ ప్రగతి నగర్,జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల (ప్రైమరీ స్కూల్) దగ్గర, ప్రియతమ నేత కూకట్పల్లి హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరగనున్నాయి ఈ కార్యక్రమానికి 121 కూకట్పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ రావు, 122 వివేకానంద డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ముఖ్య అతిథులుగా,ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు, తెలంగాణ ఉద్యమకారులు, విద్యార్థి నాయకులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు , అందరూ కలిసి ఈ కార్యక్ర మాన్ని జయప్రదం చేయగలరని శేరిలింగం పల్లి నియోజక వర్గం టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టి ముక్కల పెద్ద భాస్కర్ తెలియజేశారు.

# నేటి నుండి గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల పనివేళలు ఉదయం 7:00 గంటల నుండి11:00 వరకు

- 2:00 గంటల నుండి 5:00 గంటల వరకు
- నేటి నుండి పారిశుద్ధ మరియు ఇతర ఫిర్యాదులు ఏమైనా ఉంటే గ్రామ ప్రజలు కార్యాలయానికి లిఖితపూర్వకంగా అందజేయాలి గ్రామపంచాయతీ కార్యదర్శి టి చంద్రశేఖర్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

**ఫిబ్రవరి 18**



మునగాల:మండలకేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికుల పని వేళలు గ్రామపంచాయతీ కార్యదర్శి టి చంద్రశేఖర్ వివరాలను తెలియజేశారు, ఉదయం 7 గంటల నుండి 11 గంటల సమయం వరకు, పారిశుద్ధ్య పనులను రాజేష్ పర్యవేక్షిస్తారని, మరియు మధ్యాహ్నం 2:00 గంటల నుండి 5:00 గంటల వరకు పారిశుద్ధ పనులను లంజపల్లి నాగార్జున,పర్వేక్షిస్తారని, తెలియ జేశారు, అంతేకాకుండా ఇతర ఫిర్యాదులు ఏమైనా ఉంటే గ్రామపంచాయతీ కార్యాలయా నికి లిఖితపూర్వకంగా అందజేయాలని తెలిపారు, అంతేకాకుండా నేటి నుండి గ్రామపంచాయతీలో జిపి ఫిర్యాదుల రిజిస్టర్ మరియు ప్రజా ఫిర్యాదులపెట్టే అందుబాటులో ఉంటాయి దీనిని ప్రతిరోజు పర్యవేక్షిస్తానని, ఫిర్యాదారుడు పేరు మరియు ఫోన్ నెంబరు లేఖలో తెలపాలని లేకుంటే అది చల్లనిదిగా పరిగణించబడుతుంది, ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి టి చంద్రశేఖర్ గ్రామ ప్రజలకు తెలియజేశారు.

# ఆలయాల జోలికి ఎవరు వచ్చినా సహించేది లేదు






- త్రిశక్తి పీఠం రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలి.
- ఎర్రబెల్లి ప్రదీప్ రావు డిమాండ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నగరంలోని గోపాలస్వామి గుడి సమీపంలో ఉన్న శ్రీ మహంకాళి శక్తి పీఠాన్ని కూల్చివేయాలనే ప్రయత్నాలు హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే చర్యలని బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. శతాబ్దాలుగా భక్తుల విశ్వాసానికి కేంద్ర బిందువుగా ఉన్న ఆలయాలపై ఇలాంటి చర్యలు ఏ విధంగానూ సమర్థించబోమని ఆయన స్పష్టం చేశారు. హిందూ ఆలయాల జోలికి ఎవరు వచ్చినా, ఎంతటి వారు వచ్చినా ఊరుకునే పరిస్థితి లేదని ఆయన హెచ్చరించారు. ఆలయాన్ని కూల్చే ప్రయత్నాలు వెంటనే నిలిపివేయాలని, సంబంధిత అధికారులు ప్రజల మనోభావాలను గౌరవించి ఆలయ రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఎర్రబెల్లి డిమాండ్ చేశారు. ఈ అంశంలో అధికారులు పక్షపాత రహితంగా వ్యవహరించి, చట్టపరమైన రక్షణ కల్పించకపోతే హిందూ సమాజం పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాల్సి వస్తుందని ప్రదీప్ రావు హెచ్చరించారు. శాంతి భద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యత అన్నారు. హిందూ ధార్మిక కట్టడాల పరిరక్షణ ప్రతి ప్రభుత్వపు ప్రాథమిక బాధ్యత అని, భక్తుల విశ్వాసాలపై ఎవరైనా దాడి చేస్తే సహించబోమని ప్రదీప్ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, విహెచ్.పి నాయకులు, కార్యకర్తలు, హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ సత్య శారద

- ఫిబ్రవరి 25 నుండి వార్షిక పరీక్షలు ప్రారంభం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వ హణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై బుధవారం అదనపు కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుండి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో 26 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించబడుతాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రథమ సంవత్సరం . జనరల్ 5210, ఒకేషనల్ 793 మొత్తం 6003 విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం జనరల్ 5356, ఒకేషనల్ 807 మంది మొత్తం 6163 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు గాను జిల్లా పరీక్షల కమిటీ, ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్, 26 మంది ఛీఫ్ సూపరింటెండెంట్లు, 26 మంది డిపార్ట్ మెంటల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. 26 పరీక్షా కేంద్రాల్లో వైద్య సిబ్బంది, బందోబస్తుకు సైతం ఏర్పాట్లు, వార్షిక పరీక్షలకు గాను అన్ని పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో డ్యుయల్ డెస్కులు, గాలి, నీరు, విద్యుత్, ఫ్యాన్లు, నీటి వసతి సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వాహనాల రాకపోకలకు, ప్రశ్నాపత్రాలు, సమాధాన పత్రాల స్టోరేజ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నెం. 9240205555 నెంబరును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సవేశంలో జిల్లా రెవెన్యూ అధికారు విజయ లక్ష్మి , జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి శ్రీధర్ సుమన్,వైద్య ఆరోగ్య, ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ, పోస్టల్, ఇంటర్మీడియట్ విద్య, ఆర్టీసీ, సంబంధిత శాఖల తదితరులు పాల్గొన్నారు.




# కరాటె మాస్టర్ మన్నన్ కు శిష్యుల సత్కారం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో ఒకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు, సీనియర్ కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నాన్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా గత 35 సంవత్సరాలుగా వేల మందికి కరాటే శిక్షణను ఇచ్చి వారిని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా తీర్చిదిద్దిన మన్నాన్ మాస్టర్ ను వారి యొక్క సీనియర్ బ్లాక్ బెల్ట్ శిష్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారి శిష్యులు సీనియర్ బ్లాక్ బెల్ట్ , జె జె ఎస్ వ్యవస్థాపకులు కొమురవెల్లి భూమేశ్ మాట్లాడుతూకరాటే రంగంలో మన్నాన్ మాస్టర్ వేములవాడలో నిరుపమాన కృషి చేశారని విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం, పట్టుదల, పోరాడే శక్తిని పెంపొందించి వారిని విజేతలుగా తీర్చిదిద్దారని అన్నారు. దీనికి నిలువెత్తు నిదర్శనం కరాటే లో వారి 35 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం అని అన్నారు. లాభాపేక్ష లేని మనస్తత్వం మన్నాన్ మాస్టర్ ది అని, వేములవాడలో కరాటే అంటే మన్నాన్ మాస్టర్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో సీనియర్ బ్లాక్ బెల్ట్ బృందం కరాటే శిష్యులు విజయ్ మైఖేల్ తిరుపతి రాజు ఇబ్రహీం, భాస్కర్, జెజె ఎస్ సభ్యులు ఎస్. దామోదర్ కె.లక్ష్మీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కార్యక్రమము

**నెక్కొండ 18 ఫిబ్రవరి నీలగిరి వార్త**

నేషనల్ మిషన్ ఫర్ నేచురల్ ఫార్మింగ్ ప్రోగ్రాం లో భాగంగా నెక్కొండ మండలం లోని వెంకటనాయక్ తండా, రెడ్లవాడ రక్మి తండా గ్రామాలలో మండల వ్యవసాయ శాఖ అధికారి నాగరాజు ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం (ఆర్గానిక్ ఫార్మింగ్) అనేది రసాయన ఎరువులు, పురుగు మందులకు దూరంగా, సహజసిద్ధమైన ఎరువులు (పశువుల ఎరువు, వర్మికంపోస్ట్) మరియు పద్ధతులను ఉపయోగించి చేసే పర్యావరణహిత వ్యవసాయమని అన్నారు. ఇది నేల ఆరోగ్యాన్ని, జీవ వైవిధ్యాన్ని కాపాడుతూ, విషరహిత, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తుంది. తక్కువ పెట్టుబడితో అధిక పోషకాలతో కూడిన పంటలను పండించడంలో ఇది రైతులకు మరియు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుందని తెలియచేస్తూ రైతులకు ఘన జీవామృతం, ద్రవ జీవామృతం తయారు చేసుకోవడం, వివిధ పంటలలో వాడుకోవటం, పాస్ఫోబాక్టీరియా ఉపయోగాలు గూర్చి రైతులు తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ముఖ్య అంశాలు పంట మార్పిడి (క్రాప్ రొటేషన్) నేల సారాన్ని పెంచడానికి వివిధ రకాల పంటలను వరుసగా సాగు చేయడం. సహజ ఎరువులు: పశువుల ఎరువు, కంపోస్ట్, వర్మికంపోస్ట్, జీవామృతం ఉపయోగించడం. కలుపు మరియు చీడపీడల నియంత్రణ: ప్రకృతిసిద్ధమైన పద్ధతులైన వేప నూనె, బయో పెస్టిసైడ్స్ ఉపయోగించడం. ప్రయోజనాలు: నేల ఆరోగ్యం: నేల నిర్మాణం, నీటిని పట్టి ఉంచే సామర్థ్యం మరియు సారాన్ని మెరుగుపరుస్తుంది. ఆరోగ్యం: రసాయన రహిత ఆహారం వల్ల క్యాన్సర్, ఇతర వ్యాధుల ముప్పు తగ్గుతుంది. పర్యావరణం: భూగర్భ జలాలు కలుషితం కావు, పర్యావరణహితంగా ఉంటుంది. తక్కువ పెట్టుబడి: స్థానిక వనరులను ఉపయోగించడం వల్ల సాగు ఖర్చు తగ్గుతుంది. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన కృషి సఖిలు (సి ఆర్ పి) భూక్యా మంజుల మరియు బాదావత్ వెన్నెల ధరావత్ లలిత, శ్యామల, ఘన మరియు ద్రవ జీవామృత తయారీ విధానాన్ని రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటనాయక్ తండా గ్రామ సర్పంచ్ ధరావత్ మాలు, ఉప సర్పంచ్ దారావత్ సుమన్, రక్మి తండా గ్రామ రైతులు రవి, లక్పతి, గంగాధర్ ఏఈఓ ఎస్ రాజీవ్ లోచన్, రాజేష్ పాల్గొన్నారు.



# సాంస్కృతిక కళా ప్రదర్శనకు విశేష స్పందనకు కళాభివందనములు

**- రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తేదీ:14,15 రెండు రోజులు వేములవాడ రాజన్న క్షేత్రంలో జరిగిన మహాశివరాత్రి జాతర సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భాష సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గుడి చెరువు ఖాళీ స్థలంలో నిర్వహించిన శివార్చన సాంస్కృతిక కళా ప్రదర్శనలు దాదాపు1500 మంది కళాకారుల ప్రదర్శనలకు విశేష స్పందన లభించడం చాలా సంతోషాదాయక మని అన్నారు రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసిన కళాకారులకు కళాకారుని మనులకు అందరికీ ఉద్యమ కళాకారుల రాష్ట్ర కమిటీ పక్షాన కృతజ్ఞతలు ధన్యవాదములు కళాకారుల కళా ప్రదర్శనలు ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ అధికారులకు మరియు రాజన్న సిరిసిల్ల కలెక్టర్ కి మరియు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి రాజన్న ఆలయ అధికారికులకు ఈఓ కి మరియు జిల్లా పోలీస్ శాఖ ఎస్పీకి వివిధ శాఖల అధికారుల అందరికీ మరియు వివిధ జిల్లాల నుండి విచ్చేసిన కళాకారులు అందరికీ హృదయ పూర్వక కళాభివంద నములు తెలియ జేయుస్తున్నామని పోశెట్టి తెలిపారు.






# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణం ఆహ్వాన పత్రిక అందజేత

**- నూకలమర్రి గ్రామ ముదిరాజ్ సంఘ అధ్యక్షులు లిక్కిడి జితేందర్**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం లో నూకలమర్రి గ్రామంలో శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణం ఈ నెల 22 ఆదివారం ఘనంగా జరుగుతుంది వేములవాడ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని ఆహ్వానించడానికి నూకలమర్రి గ్రామ ముదిరాజ్ సంఘ అధ్యక్షులు లిక్కిడి జితేందర్ పెద్ద మనిషి పిట్టల మోహన్ పెండ్యాల తిరుపతి పిట్టల వెంకటేష్ కుమార్ పిట్టల మహేష్ పిట్టల తిరుపతి పిట్టల మల్లేశం పిట్టల చిన్న వెంకటేశం గొడుగు శేఖర్ మాజీ సర్పంచ్ వకులాభారం శ్రీనివాస్ బొడ్డు రాములు సోమినేని బాలు ఆహ్వానించారు ఇచ్చట గ్రామ ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు తదితరులు ఉన్నారు.



# సంఘం (ఆర్ఎస్ఎస్) ఎవ్వరికీ వ్యతిరేకం కాదు

## ఆర్ఎస్ఎస్ అఖిల భారతీయ కార్యకారిణి సభ్యులు రామ్ మాధవ్ జి

కరీంనగర్ నీలగిరి వార్త

సంఘం ఎవ్వరికీ వ్యతిరేకం కాదని, ప్రతి ఒక్కరూ దేశాన్ని ప్రేమించాలని, దేశ ఉన్నతి కోసం పని చేయాలని ఆర్ఎస్ఎస్ కోరుకుంటుందనిఅఖిల భారతీయ కార్యకారిణి సభ్యులు రామ్ మాధవ్ జి అన్నారు. సంఘ శతజయంతి లో కరీనగర్ పట్టణంలో ప్రతిష్టిత వ్యక్తుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రధాన వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ సంఘాన్ని అర్థం చేసుకోవటం కష్టం, అపార్థం చేసుకోవటం సులువని అన్నారు. సంఘం కొత్త సిద్ధాంతాన్ని చెప్పటం లేదని ప్రాచీన కాలం నుండి వస్తున్న సాంస్కృతిక పరంపర నుండి వికసించిన అంశాలనే చెబుతుందని తెలిపారు. వేదాలు,పురాణాలు,ఉపనిషత్తులు,భగవద్గీత, రామాయణ, మహాభారతాల పరంపరలోని అంశాలే సంఘం చెప్తున్న సిద్ధాంతమని చెప్పారు. ఇదే ఆలోచనతో అరవింద ఘోష్, బాలగంగాధర తిలక్,మహాత్మా గాంధీ, అంబేద్కర్ లు కూడా పనిచేశారని చెప్పారు. డాక్టర్ హెడ్గేవార్ జీ అదే పరంపరలో సంఘ్ ను స్థాపించారన్నారు. సంఘం వందేళ్ల ప్రయాణాన్ని నాలుగు దశలుగా చెప్పుకోవచ్చని మొదటి దశలో సంఘము అవరోధాన్ని, వ్యతిరేకతని ఎదుర్కొందని, రెండవ దశలో ప్రజల్లోకి వెళ్లి అనుకూల వాతావరణాన్ని నిర్మించుకుందని, . మూడవ దశలో సామాజిక సమస్యల పరిష్కారానికి నడుం బిగించిందని, దీంతోనే వివిధ క్షేత్రాలు ప్రారంభమయ్యాయన్నారు.. నాలుగవ దశలో దేశంలోని సామాన్య జన బాహుళ్యంలోకి సంఘం విస్తరించిందని సోదాహరణంగా చెప్పారు. సంఘం పని పూర్తి కాలేదని, భవిష్యత్ భారత నిర్మాణం కోసం పంచ పరివర్తన ను ముందు నిలిపిందని వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విభాగ్ సహ సంఘచాలకులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి , జిల్లా సంఘచాలకులు నిరంజన చారి, జిల్లా సహసంఘచాలకులు ఎలగందుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# రాజన్న సిరిసిల్ల లైసెన్స్ సర్వేయర్ అసోసియేషన్ ఎన్నిక

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల లైసెన్స్ సర్వేయర్ అసోసియేషన్ 2026 నూతనంగా ఏర్పడడం జరిగింది. ఇందులో అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులు ఇతర పదవులు ఎన్నుకోవడం జరిగింది. ఇందులో భూభారతి చట్టం కింద పరీక్షలు రాష్ట్రవ్యాప్తంగా జరిపినారు. ఇందులో మన రాజరా సిరిసిల్ల డిస్టిక్ లో 91 మంది లైసెన్స్ సర్వేర్లు పరీక్షలు ఉత్తర్వులు సాధించినారు. ఇందులో ఈరోజు నూతనంగా కార్యవర్గం ఏర్పడడం జరిగింది.అధ్యక్షులు - చింతకింది అర్జున్ ఉపాధ్యక్షులు - 1. రుద్ర సాయి 2. కావాటి మైపాల్ క్యాషియర్ కొంపల్లి వసుంధర సెక్రటరీ కీసరి భరత్ అడ్వైజర్లు 1. పసుల అంజయ్య 2. భూక్యా చంద్రం.



# మందమర్రి బంద్ కు బి.ఆర్.ఎస్ పిలుపు

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ అరెస్ట్ నేపథ్యంలో మందమర్రి పట్టణ అధ్యక్షుడు జంగిల్ రవీందర్, బత్తుల శ్రీనివాస్ బంద్ కు పిలుపునిచ్చారు. గురువారం మందమర్రి పట్టణ బంద్ కు స్థానిక వ్యాపారులు, ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని పిలుపు కోరారు. వర్తక, వ్యాపార, వాణిజ్య, హోటల్స్, ప్రైవేటు విద్యాసంస్థలు, ప్రభుత్వ విద్యాలయాలు, బ్యాంకులు, దుకాణాలు బంద్ కు సహకరించాలని అన్నారు. పట్టణ ప్రజలు స్వచ్ఛందంగా బందులో పాల్గొని బాల్క సుమన్ అక్రమ అరెస్టుకు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని జంగిల్ రవీందర్ విజ్ఞప్తి చేశారు.




# గుమ్మడిదలలో అభివృద్ధిని పరుగులు పెట్టించండి

**నూతన మున్సిపల్ పాలకవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే జిఎంఆర్**

పటాన్చెరు / నీలగిరి వార్త

ప్రతిపక్షంలో ఉన్నప్పటికిని ప్రజలు ఎంతో నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారని.. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గుమ్మడిదల మున్సిపాలిటీని అభివృద్ధిలో పరుగులు పెట్టించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నూతన పాలకవర్గానికి సూచించారు.బుధవారం గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులకు శాలువాలు కప్పి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు.. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు సిఎస్ఆర్ నిధులు కేటాయించి అభివృద్ధిని పరుగులు పెట్టిద్దామని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. అతి త్వరలో గుమ్మడిదలలో పర్యటిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# తాసిల్దార్ కార్యాలయం ఎదుట కోతుల ఆగడాలు అధికారుల నిర్లక్ష్యం?

పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 18 నీలగిరి వార్త

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట కోతుల బెడద రోజురోజుకీ పెరుగుతోంది. కార్యాలయం వద్ద పార్క్ చేసిన ద్విచక్ర వాహనాల్లో ఉంచిన వస్తువులను కోతులు లాగి కింద పడేస్తూ నష్టం కలిగిస్తున్నాయి. వాహనాలపై ఉన్న కవర్లు, ఫైళ్లు, ఇతర సామగ్రిని చించేస్తూ అల్లరి చేస్తున్నాయి. ప్రభుత్వ కార్యాలయం ప్రాంగణమే కోతుల ఆవాసంగా మారడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా దస్తావేజులు, ముఖ్య పత్రాలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. కొన్నిసార్లు కోతులు అకస్మాత్తుగా దూసుకొచ్చి భయపెడుతున్నాయని, మహిళలు మరియు వృద్ధులు కార్యాలయానికి రావడానికి కూడా సంకోచిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.ఇంత తీవ్రమైన సమస్య నెలకొన్నప్పటికీ సంబంధిత శాఖలు స్పందించకపోవడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కారానికి స్పష్టమైన చర్యలు తీసుకోకపోతే పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. వెంటనే అటవీశాఖ లేదా సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# విద్యార్థులు ప్రయాణించే వాహనాలపై ప్రత్యేక తనిఖీలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లాలో ఆటో రిక్షాలు మరియు ఇతర వాహనాల ద్వారా ప్రయాణించే విద్యార్థుల భద్రతను ప్రధానంగా దృష్టిలో ఉంచుకొని, జిల్లా రవాణా అధికారి ఆదేశాల మేరకు ఆటో రిక్షాలు, మినీ క్యాబ్‌లపై విస్తృత స్థాయిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల సందర్భంగా మద్నూర్ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పలు వాహనాలను గుర్తించారు. సహాయక మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రఫీ మరియు ఉదయ్ సంబంధిత వాహనాలను సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు చేపట్టారు. అదేవిధంగా, ఆటో అడ్డాలవద్ద డ్రైవర్లకు రహదారి భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రవాణా అధికారి కె. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల భద్రత ప్రతి ఒక్కరి సామూహిక బాధ్యత అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపే సమయంలో వారు సురక్షితమైన మరియు అనుమతులున్న వాహనాలలోనే ప్రయాణిస్తున్నారా అన్న విషయాన్ని తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. అలాగే రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తూ రవాణా శాఖకు పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని అధికారులు తెలిపారు.



# నూతన తాసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన ఆర్డిఓ సదుపాయాలపై సమగ్ర సమీక్ష

పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 18 నీలగిరి వార్త

నూతనంగా ప్రారంభం కానున్న తాసిల్దార్ కార్యాలయాన్ని ఆర్డిఓ గంగయ్య సమగ్రంగా పరిశీలించారు. కార్యాలయం ప్రారంభానికి ముందు అన్ని విభాగాలు సక్రమంగా సిద్ధంగా ఉన్నాయా అనే అంశంపై ఆయన ప్రత్యక్షంగా తనిఖీ నిర్వహించారు. భవన నిర్మాణం, గదుల విభజన, ప్రజలకు కూర్చునే ఏర్పాట్లు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ మరియు భద్రతా సదుపాయాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.ప్రజలు అధికంగా వినియోగించే రికార్డు విభాగం, మీ సేవా కేంద్రం, ధ్రువపత్రాల జారీ కౌంటర్లు, ఫిర్యాదుల స్వీకరణ కేంద్రం వంటి విభాగాల పనితీరును సమీక్షించారు. భూ రికార్డులు, ఆదాయ ధ్రువపత్రాలు, కుల మరియు నివాస ధ్రువపత్రాల జారీ ప్రక్రియ వేగవంతంగా జరిగేలా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. ప్రజలు గంటల తరబడి వేచి ఉండకుండా టోకెన్ విధానం, డిజిటల్ డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచనలు చేశారు.రికార్డుల భద్రత, డిజిటల్ సేవల అమలు, కంప్యూటరీకరణ పనులపై కూడా సమీక్ష నిర్వహించారు. పాత రికార్డులను సురక్షితంగా భద్రపరచడంతో పాటు డిజిటల్ రూపంలో భద్రపరచే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# జిల్లా పోలీస్ కార్యాలయ అధికారిక కమ్యూనికేషన్ వ్యవస్థలో కీలక మార్పులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయ అధికారిక కమ్యూనికేషన్ వ్యవస్థలో కీలక మార్పులు చేయడమైనది. సమాచార భద్రతను పటిష్టం చేయడానికి మరియు ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఇప్పటి వరకు వాడుకలో ఉన్న సాధారణ జిమెయిల్ (+ఝఅశ్రీ) ఐడిలను నిలిపివేసి, వాటి స్థానంలో నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ (చీ×జవమీఝఅశ్రీ రావతీజఅఎవం) వారి సురక్షితమైన ప్రభుత్వ ఈమెయిల్ ఐడిలను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇకపై జిల్లా ఎస్పీ కార్యాలయానికి గానీ, ఇతర పోలీస్ విభాగాలకు గానీ పంపే ఫిర్యాదులు లేదా అధికారిక సమాచారం కేవలం వ్‌ంజూశీశ్రీఅఎవ.ప్రశీజ.అఅ మెయిల్ ఐడిలకే పంపవలసి ఉంటుంది. పాత జిమెయిల్ ఐడిలకు పంపే మెయిల్స్ ఇకపై పరిగణనలోకి తీసుకోబడవు కావున, ప్రజలు మరియు ప్రభుత్వ అధికారులు ఈ మార్పును గమనించి, ఇకపై కేవలం కొత్త చీ×జవమీఝఅశ్రీ రావతీజఅఎవం ని మాత్రమే సంప్రదింపుల కోసం వినియోగించవలసిందిగా కోరడమైనది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయం & జిల్లాలోని అన్ని పోలీస్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ల కొత్త ఈమెయిల్ ఐడీలు రూపొందించబడినాయి..

# పట్టణంలో వేసవిలో నీటి ఎద్దడి రానివ్వం

- మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్
- బుర్ర మత్తడి,ఫిల్టర్ బెడ్ల పరిశీలన
- అధికారులకు కీలక ఆదేశాలు జారీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కామారెడ్డి పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సలహాదార మహమ్మద్ అలీ షబ్బీర్ సూచన మేరకు బుధవారం ఆమె పట్టణంలోని బుర్ర మత్తడి,ఫిల్టర్ బెడ్లను మున్సిపల్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు.ఈ సందర్భంగా ఫిల్టర్ బెడ్ల పనితీరును పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడుతూ.. పట్టణంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బుర్ర మత్తడి వద్ద ప్రస్తుతం ఉన్న వనరులకు అదనంగా మరో మూడు కొత్త బోర్లు వేయించాలని,వీటికి అంతరాయం లేని విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేకంగా ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి,ఏఈ వేణు ప్రసాద్‌లకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ఫిల్టర్ బెడ్ల వద్ద పరిశుభ్రత విషయంలో రాజీ పడకూడదని,ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలని సూచించారు.ప్రతి ఇంటికి తాగునీరు సక్రమంగా అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కోరారు.వేసవి ప్రణాళికలో ఏవైనా లోపాలు ఉంటే సహించేది లేదని ఆమె హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి,ఏఈ వేణు ప్రసాద్‌లతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు అన్వర్,కాల్ల గణేష్, భాస్కర్ గౌడ్,గడ్డమీద మహేష్,అంజద్,లడ్డు, భూపతి,గంగాధర్, వాజిద్,లోలం శ్రీనివాస్, జెర్సీ నర్సింహులు, మామిడి లక్ష్మణ్,కె. లలిత, బబ్లు,మాజీద్, జావేద్,యూనుస్, సిద్ధిఖ్,గ్యార సాయిలు, మన్సూర్ మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వని కళాశాలపై చర్యలు తీసుకోవాలి

- ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారికి వినతి పత్రం అందజేత

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రోజున జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారికి హాల్ టికెట్స్ ఇవ్వని కళాశాలలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో కొన్ని ప్రైవేటు కళాశాలలు ఫీజు కట్టకుంటే హాల్ టికెట్స్ ఇవ్వమని విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కచ్చితంగా ఫీజు కట్టాలని వేధిస్తున్నారని వెంటనే అలాంటి కళాశాలలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థులకు హాల్ టికెట్ రాదని భయంతో విద్యార్థులు అయోమయానికి గురయ్యే పరిస్థితి ఉందని అన్నారు విద్యార్థులందరికీ హాల్ టికెట్ ఇచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.




# నేరాల నివారణలో సీసీ కెమెరాలు కీలకం

- మోతె గ్రామ ప్రజల సహకారంతో 5 సోలార్ సీసీ కెమెరాల ప్రారంభం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

నేరాల నియంత్రణ మరియు ప్రజల భద్రతను బలోపేతం చేయడంలో సీసీ కెమెరాలు అత్యంత సమర్థవంతమైన సాధనమని లింగంపేట్ పోలీసులు తెలిపారు. లింగంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోతె గ్రామంలో గ్రామస్తుల స్వచ్ఛంద సహకారంతో ఏర్పాటు చేసిన 05 ఆధునాతన సోలార్ సీసీ కెమెరాలను లింగంపేట్ ఎస్ఐ పి. దీపక్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, సీసీ కెమెరాలు గ్రామంలో 24 గంటలపాటు నిరంతర నిఘా నిర్వహిస్తూ నేరాల నివారణలో కీలక పాత్ర పోషిస్తాయని, నిందితులను వేగంగా గుర్తించి పట్టుకోవడంలో పోలీసులకు ఎంతో సహాయపడతాయని తెలిపారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని, గ్రామ భద్రతను మరింత పటిష్టం చేయడంలో ఇవి ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. మోతె గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం అభినందనీయమని, ప్రజలు మరియు పోలీసులు సమన్వయంతో పనిచేస్తే నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. ఈ కెమెరాల ద్వారా గ్రామంలో జరిగే ప్రతి కదలికపై నిఘా ఉండి, అనుమానాస్పద వ్యక్తులను త్వరితగతిన గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవడం సాధ్యమవుతుందని వివరించారు. అదే విధంగా ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, ముఖ్యంగా తెల్లవారుజామున లేదా రాత్రి వేళల్లో బయటకు వెళ్లే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ముందుకు వచ్చిన మోతె గ్రామస్తులను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందిస్తూ, జిల్లాలోని ప్రతి గ్రామం సీసీ నిఘాలోకి రావడానికి ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లింగంపేట్ పోలీస్ సిబ్బంది మరియు మోతె గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# పరిశ్రమల అభివృద్ధికి జెడ్ సర్టిఫికేషన్ ఎంతో కీలకం

- జిల్లా సమాఖ్య మీటింగ్ హాలులో జెడ్ సర్టిఫికేషన్‌పై అవగాహన
- జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం హనుమంతు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలంటే జెడ్ సర్టిఫికేషన్ ఎంతో అవసరమని రాజన్న సిరిసిల్ల జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ టి. హనుమంతు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాంప్ (=ూవీూ) ప్రాజెక్ట్ కింద జిల్లా పరిశ్రమల కేంద్రం, రాజన్న సిరిసిల్ల ఈడీసీ (జుణజ) టీం ఆధ్వర్యంలో బుధవారం తంగళ్లపల్లి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని జిల్లా సమాఖ్య మీటింగ్ హాలులో జెడ్ సర్టిఫికేషన్‌పై ఒక రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీఎం హనుమంతు మాట్లాడుతూ జీరో డిఫెక్ట్ – జీరో ఎఫెక్ట్ నినాదంతో నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేస్తూ పర్యావరణానికి హాని కలగకుండా పరిశ్రమలను నిర్వహించడం ద్వారా వ్యాపారవేత్తలు ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. అతిథి అధ్యాపకులుగా హాజరైన జెడ్ ఫెసిలిటేటర్ బి. విజయ్‌కుమార్ మరియు చార్టెడ్ అకౌంటెంట్ టి. అంజనేయులు జెడ్ సర్టిఫికేషన్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.




# ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషితో ఇంటింటికీ 'అమృత్' జలం!

- మున్సిపల్ వైస్ చైర్మన్ మతమాల భాగ్యవతి

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి పట్టణ ప్రజల తాగునీటి కష్టాలను శాశ్వతంగా దూరం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమృత్ 2.0 ప్రాజెక్ట్ పనులు జోరందుకున్నాయి. ఈ పథకంలో భాగంగా బుధవారం 7వ వార్డులో ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఇచ్చే ప్రక్రియను మున్సిపల్ వైస్ చైర్మన్ మత్తమాల భాగ్యవతి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు గారి ప్రత్యేక కృషితో 35 కోట్ల రూపాయల భారీ నిధులతో ఈ ప్రాజెక్ట్ పనులు సాగుతున్నాయని తెలిపారు. పట్టణంలో కొత్త ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం, పాత పైప్‌లైన్ల స్థానంలో నూతన పైప్‌లైన్ల ఏర్పాటు, మరియు ఆధునిక నీటి సరఫరా వ్యవస్థ విస్తరణ పనులు వేగవంతంగా జరిగేలా ఎమ్మెల్యే గారు నిరంతరం అధికారులతో సమీక్షిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించాలనే సంకల్పంతో శ్రమిస్తున్న ఎమ్మెల్యే గారికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రజలకు సూచన:**

వార్డులోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ ఆధార్ కార్డును అధికారులకు చూపించి ఇంటింటి కుళాయి కనెక్షన్ పొందాలని వైస్ చైర్మన్ సూచించారు. ఈ కార్యక్రమంలో నైన్త్ వార్డ్ కౌన్సిలర్ గాజె విజయలక్ష్మి తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరుపతి, కాంగ్రెస్ నాయకులు ప్యాలల రాములు మున్సిపల్ అధికారులు, వార్డు ప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# జిల్లాలోని పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ

- కేసు ఫైళ్లను స్వయంగా పరిశీలించి, దర్యాప్తులో నాణ్యత పెంచాలని ఆదేశం.
- ప్రజల ఆస్తి రక్షణే లక్ష్యం వేసవి దృష్ట్యా రాత్రి గస్తీ ముమ్మరం.
- నేరాల నియంత్రణే ధ్యేయం
- ప్రజల భద్రతే మా ప్రధమ కర్తవ్యం .
- ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు.
- రంజాన్ పండుగను మతసామరస్యంతో, శాంతియుతంగా జరుపుకోవాలి
- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈరోజు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అధ్యక్షతన నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎస్పీ పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలతో కలిసి సమీక్షించారు. కేసు ఫైళ్లను స్వయంగా పరిశీలించిన ఆయన, ముఖ్యంగా తీవ్రమైన నేరాల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. "ప్రజల భద్రతే మన ప్రథమ కర్తవ్యం" అని గుర్తు చేస్తూ, ప్రతి కేసులో పారదర్శకమైన విచారణ జరిపి బాధితులకు పోలీసులు కొండంత అండగా నిలవాలని, సత్వర న్యాయం అందేలా చూడాలని సూచించారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ూతీతీఅజవ 'ూశ్రీఅజవ' కార్యక్రమంపై ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. పి పి టి ప్రజెంటేషన్ ద్వారా ప్రమాద పరిస్థితులను సమీక్షించిన ఆయన, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న 'బ్లాక్ స్పాట్‌లను' గుర్తించి అక్కడ సైన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రహదారులకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించడమే కాకుండా, రోడ్డు ఇంజనీరింగ్ లోపాలను గుర్తించి హైవే అథారిటీ & పంచాయతీరాజ్ అధికారులతో సమన్వయం చేసుకుని సరిదిద్దాలన్నారు. ప్రతిరోజూ డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్ మరియు మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు స్పష్టం చేశారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ దిశానిర్దేశం చేశారు. ఎస్‌హెచ్‌ఓలు తమ పరిధిలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకోవాలని, విలేజ్ పోలీస్ అధికారులు ముందస్తు సమాచార సేకరణలో క్రియాశీలకంగా వ్యవహరించాలని సూచించారు. రౌడీ షీటర్లు, పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచుతూ, బ్లూకోల్ట్స్ మరియు నైట్ పెట్రోలింగ్ సిబ్బంది 'పాపిలోన్ డివైస్' ద్వారా అనుమానితుల వేలిముద్రలను సేకరించాలని ఆదేశించారు. ముఖ్యంగా వేసవి కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజల ఆస్తి రక్షణే లక్ష్యంగా దొంగతనాలు జరగకుండా రాత్రి గస్తీని మరియు బీట్లను ముమ్మరం చేయాలని, ప్రజలకు దొంగతనల నివారణ అవగాహణ కార్యక్ర మాలు నిర్వహించాలన్నారు.నేరాల ఛేదనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. మహిళా భద్రత, ఆర్థిక నేరాలు మరియు సైబర్ మోసాల పట్ల ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిని చైతన్యపరచాలన్నారు. ప్రజలకు పోలీసుల పట్ల నమ్మకం కలిగేలా పారదర్శక సేవలు అందించాలని పిలుపునిచ్చారు.రానున్న రంజాన్ పండుగను మతసామరస్యంతో, శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పి ప్రజలకు సూచించారు ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కే. నరసింహారెడ్డి, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఐపీఎస్, డీఎస్పీలు శ్రీనివాసరావు, విట్టల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మదూసుధన్, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ మురళి, సీసీయస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మరియు జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.



# టిడిపిలో చేరిన మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మున్సిపాలిటీలో వైసిపి కి చెందిన చైర్మన్ కౌన్సిలర్లు బుధవారం తెలుగుదేశం పార్టీలోకి చేరారు. మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి కౌన్సిలర్లు ఐదుగురు మాజీ కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయ్యారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ సమక్షంలో మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి ఐదుగురు కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు టిడిపి పార్టీలోకి జాయిన్ అయ్యారు. 3 వ వార్డు కౌన్సిలర్ వరిగేటి లలిత కుమారి , 5 వ వార్డు కౌన్సిలర్ అక్షయపాత్ర శ్రీనివాస్ రవీంద్ర , 10 వ వార్డు కౌన్సిలర్ బత్తి నాగరాజు , 20 వ వార్డు కౌన్సిలర్ పతివాడ నాగమణి , మాజీ కౌన్సిలర్లు భావన రాజేష్ , పతివాడ రామరావు కొడమంచిలి విజయ కుమార్ , వరిగేటి సుధాకర్ తదితరులు టీడీపీ లో చేరారు వారికి రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ టీడీపీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. చైర్మన్ కౌన్సిలర్ మాట్లాడుతూ చంద్రబాబు పరిపాలనలో రాష్ట్రం అభివృద్ధికి బాట వేస్తున్నారని చంద్రబాబు పరిపాలన నచ్చి తెలుగుదేశం పార్టీలోకి జాయిన్ అవుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి , జోనల్ ఇంచార్జ్ సుజయ్ కృష్ణ రంగారావు , టుమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి కంఠమణి రామకృష్ణ , మద్దిపట్ల శివరామ కృష్ణ ,



నియోజకవర్గ పరిశీలకులు గొర్రెల శ్రీధర్ , కొవ్వూరు టౌన్ టీడీపీ అధ్యక్షులు అర్జిల్లి రామకృష్ణ నాయకులు సూరపని చిన్ని సూర్యదేవర రంజిత్ , మద్దిపాటి ప్రకాష్ తాళ్లపూడి మండలం టీడీపీ అధ్యక్షులు సిద్దా దుర్గా ప్రసాద్ కొవ్వూరు మండలం టీడీపీ అధ్యక్షులు బేతిన నారాయణ , కాకర్ల సత్యేంద్ర , బర్ల శ్రీను , బొబ్బిలి పేర్రాజు , గెల్లా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మందా కృష్ణ మాదిగ పర్యటన అడ్డుకుంటాం

- మందా కృష్ణ మాదిగకు దళిత సంఘాల హెచ్చరిక
- డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ గారి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంద కృష్ణ మాదిగ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి!- మంద కృష్ణ మాదిగను రాష్ట్రంలో ఎక్కడా అడుగు పెట్టకుండా ఉద్యమిస్తాం

**అమలాపురం, ఫిబ్రవరి 18**

**నీలగిరి వార్త ప్రతినిధి**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మార్పీఎస్ నాయకుడు మంద కృష్ణ మాదిగ డాక్టర్ అంబేద్కర్ విగ్రహం కాళ్లు పట్టుకొని క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో రాష్ట్రంలో నువ్వు ఎక్కడ పర్యటన చేసినా దళిత సంఘాలు అంబేద్కర్ అభిమానులు గా అడ్డుకుంటామని హెచ్చరించారు స్థానిక బుద్ధ విహార్ లో బుధవారం దళిత బహుజన మహిళా శక్తి కన్వీనర్ కొంకి రాజా మణి అధ్యక్షత న దళిత సంఘాల ముఖ్య నాయకులతో అత్యవసర సమావేశం జరిగింది మంద కృష్ణ మాదిగ అనేక రోజులు గా దళితుల ఆరాధ్య దైవం అయిన అంబేద్కర్ని టీవీ ఛానల్ లో డిబేట్ మరియు బహిరంగ సభల్లో అవమాన పరుస్తూ, తక్కువ చేస్తూ ఒక వర్గాన్ని రెచ్చగొడుతూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఇది మొదటి సారి కాదు బాబా సాహెబ్ ఇచ్చిన రిజర్వేషన్ అనుభవిస్తూ తల్లిపాలు తాగి రొమ్ము గుద్దినట్లు గా వ్యవహరిస్తూ మనువాది గా మారి అంబేద్కర్ని అవమానపరుస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు . ఈ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ మందబుద్ధి గల మంద కృష్ణ మాదిగ కు మతిభ్రమించిందని బిజెపి మరియు కూటమి ప్రభుత్వ అండ చూసుకుని చెంచా గా మారి మంద కృష్ణ కు జీవితాన్ని ఇచ్చిన అంబేద్కర్ ని తక్కువ చేసి మాట్లాడుతున్నాడని, మంద కృష్ణ మనువాద నీచ రాజకీయాలు మానుకోవాలని అన్నారు అప్పటి కాన్సీరామ్ తన రచనల్లో చెప్పిన చెంచా మంద కృష్ణ అని అన్నారు మాదిగలను మోసం చేసి పద్మశ్రీ తెచ్చుకున్నాడని కృష్ణ మాదిగ ఆకాశం మీద ఉమ్ము వేస్తే తన మీదే పడుతుందని ఆకాశము లాంటి అంబేద్కర్ ఈ దేశానికి అవతార పురుషుడని అన్ని వర్గాల




ప్రజలకు హక్కులు కల్పించాలని అలాంటి అంబేద్కర్ ను తన స్వార్థానికి వాడుకుని ఇప్పుడు విమర్శించడం దారుణమని అన్నారు!అధికార పార్టీ అండ చూసుకుని అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే రాష్ట్రంలో ఎక్కడా తిరగనివ్వమని అడుగు కూడా పెట్టనివ్వమని నాయకులు హెచ్చరించారు!అంబేద్కర్ ని అవమానించిన మంద కృష్ణ మాదిగ పై క్రిమినల్ కేసు నమోదు చెయ్యాలని, తనకు ఇచ్చిన పద్మశ్రీ రద్దు చేయాలని ఈనెల 25 వ తేదీ మంద కృష్ణ మాదిగ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ పర్యటన సందర్భంగా గో బ్యాక్ నినాదాలు చేసి అన్ని మండల కేంద్రాలలో నిరసన ప్రదర్శనలు ఉద్యమ కార్యచరణ చేస్తామని ఖబడ్దార్ కృష్ణ మాదిగ అని హెచ్చరిస్తూ సమావేశం లో ఐక్యంగా తీర్మానించారు ఈ సమావేశంలో ఇసుకపట్ల రఘుబాబు, పెయ్యల పరశు రాముడు, రేవు తిరుపతి రావు జక్కల అరుణకుమార్ నాగాబత్తుల ప్రసాద్ నెల్లి రమణ జల్లి శ్రీనివాస్ గూటం సాయి మాకే సిద్దు నాగారపు శ్రీను కాశి వెంకట్రావు, గోసంగి ఆనందరావు, సాపే రమేష్, నూకపేయి చిన్నా, సుధాకర్, కడిమి చిన్నం రాజు మెండి డేవిడ్, గెల్లా రాజేంద్ర పెయ్యల ప్రతాప్ దుర్గాప్రసాద్ పొలమూరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ నిర్వహిస్తున్న మన్ కీ బాత్ బ్రోచర్స్,పోస్టర్స్ ఆవిష్కరణ

**అమలాపురం, ఫిబ్రవరి 18**

**నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రధాని మోదీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మన్ కీ బాత్ మనసులో మాట కార్యక్రమానికి సంబంధించి బ్రోచర్స్,పోస్టర్స్ ను డా.బి. ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు, బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు అయ్యాజీ వేమ, రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్, జిల్లా మన్ కీ బాత్ కన్వీనర్ నాగిరెడ్డి సతీష్ రావు, బిజెపి యువమోర్చా జోనల్ ఇంచార్జి ఈశ్వర్ గౌడ్,కో కన్వీనర్ ఎస్.సాధ్దిక్ తదితర బిజెపి నాయకులు అమలాపురం పార్టీ ఆఫీసులో విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రధాని మోదీ మన్ కీ బాత్ కార్యక్రమం ఎంతగానో ప్రజాదరణ పొందిందని,ఈ కార్యక్రమం ప్రజలకు విద్యార్థులకు, రైతులకు మరింత చేరువయ్యేలా ప్రధాని మోదీ ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారని పేర్కొన్నారు.ప్రధాని మోదీ మదిలో తలచిన మన్ కీ బాత్ కార్యక్రమం 2014 అక్టోబర్ 3 న ప్రారంభించారనీ, మారుమూల ప్రాంతాలలో సృజనాత్మక వారి కృషిని ప్రపంచానికి తెలియజేయడం, విజ్ఞాన తరంగాలు, వైజ్ఞానిక అంశాలు వినడం చూడడం వల్ల తెలియని స్వాభిమానం మనలో పెరుగుతుందనీ ఆకాంక్షతో, విద్యార్థులలో విషయ పరిజ్ఞానాన్ని పెంచి వారిని దేశాభివృద్ధిలో భాగస్వాములను చేసే లక్ష్యంతో ఈ నెల ఫిబ్రవరి 22న జరిగే 131వ ఎపిసోడ్ నుండి మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో పోటీలు నిర్వహించి వారికి తగిన బహుమతులు అందజేయనున్నట్లు డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా



అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమలాపురం రూరల్ బిజెపి అధ్యక్షుడు బొంతు శివాజీ, ఆలమూరు మండల బిజెపి అధ్యక్షుడు సుంకర శ్రీరామ్,జిల్లా మాజీ కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు గోకరకొండ గంగన్న స్వామి,ముమ్మిడివరం మండల బిజెపి అధ్యక్షుడు ఎస్ .శర్మ,అల్లవరం మండల బిజెపి అధ్యక్షుడు కట్టాల నారాయణ మూర్తి తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తోట

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా తోట రామకృష్ణ ని నియమించిన సందర్భంగా కొవ్వూరు నియోజకవర్గ నుండి తాడేపల్లి వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో వరకు తోట రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం భారీ కారు ర్యాలీ గా వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం ఇచ్చి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసిన తోట రామకృష్ణ మిత్ర బృందం.



# రెవెన్యూ ఉద్యోగస్తులకు పదోన్నతులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని వీఆర్ఏలకు మరియు నైట్ వాచర్లకు పదోన్నతి. కొవ్వూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని 21 మంది వీఆర్ఏలకు ఆఫీసు అవార్డినేటుగా మరియు నలుగురు నైట్ వాచ్మెన్ లకు ఆఫీసు సవాడినేట్లుగా మొత్తం 25 మందికి ప్రమోషన్ ఉత్తర్వులను రెవెన్యూ డివిజనల్ అధికారి రాణి సుష్మిత ఆర్డీవో కార్యాలయంలో బుధవారం అందజేశారు. పదోన్నతి పొందిన ఆఫీస్ సబార్డినేటర్లను అవసరమైన ఖాళీలు ఉన్నచోట భర్తీ చేస్తామని ఆర్డీవో తెలిపారు. ఇప్పటివరకు కన్సాల్టేడ్ పే లో ఉన్న వారందరూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం బేసిక్ పిఎ,డీఏలు పొందుతారని ఆర్డీవో తెలిపారు.పదోన్నతి పొందిన అందరూ వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు.



# కొవ్వూరు లోతేదేపా పట్టణ అధ్యక్షుడు.. జనసేన ఇంచార్జి మధ్య తీవ్ర ఘర్షణ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు శ్రీనివాసపురం గోదావరి గట్టు రావణబ్రహ్మ శివాలయం దగ్గర ఏపీ టూరిజం ప్రాజెక్టు సంబంధించిన వర్కు చేపట్టిన టీవీ రామారావు అడ్డుకున్న మత్స్యకారులు ఏపీ టూరిజం పేరుతో జరుగుతున్న చర్యల వల్ల గంగపుత్రుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి.ఈ వ్యవహారంలో జనసేన పార్టీ కొవ్వూరు ఇంచార్జ్ టీవీ రామారావు గంగపుత్రుల జీవనోపాధిని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని గంగపుత్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో అనేక కుటుంబాలు కడుపు నిండా తిండి తినలేని పరిస్థితికి చేరుతున్నాయి.గంగపుత్రుల బాధను అర్థం చేసుకుని, ఈ అంశంపై తక్షణమే జోక్యం చేసుకొని న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.మేము అభివృద్ధి కి వ్యతిరేకం కాదు కానీ మా బతుకులు నాశనం కాకుండా చూడాలి అని గంగపుత్రుల ఆవేదనను వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో కొవ్వూరు పట్టణ తెదేపా అధ్యక్షులు ఆర్జిల్లి రామకృష్ణ, జనసేన కొవ్వుర్ నియోజకవర్గ ఇన్చార్జ్ టీవీ రామారావు మధ్య తీవ్ర వాదోప వాదాలు జరిగాయి. దీనిపై కొవ్వూరు తాసిల్దార్ స్పందిస్తూ పర్మిషన్లకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. ఎమ్మార్వో ఎం దుర్గాప్రసాద్ జల వనరుల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ జి.మణికంఠరాజు మత్స్య శాఖ అధికారులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న కూటమి నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలో కుటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధికి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి వాటిని ఎప్పటికప్పుడు దగ్గరుండి పరిశీలిస్తున్న ఐ పంగిడి కూటమి నాయకులు. కూటమి ప్రభుత్వం తరుపున బాధ్యతగా గ్రామంలో రజకుల వీది, శ్రీ కృష్ణుడు గుడి వద్ద డ్రైనేజీ వాటర్ రోడ్లు పై నడవటం వలన అక్కడ ప్రాంతం డ్రైనేజీ నీరు నిల్వ ఉండి దోమలకు నిలయం లా ఉండటాన్ని , అలాగే గ్రామంలో దోమలు విపరీతంగా దోమల మందు ఊరంతా పిచికారి చేయించారు శ్రీకృష్ణుడు గుడి వద్ద జేసిబి తో డ్రైనేజీ తీయించి తూరలు వేయించటం జరిగింది.ఈ కార్యక్రమం ఏఎంసీ డైరెక్టర్లు జొన్న బాలకృష్ణ, కొప్పాక విజయ్ కుమార్,పెరుగు శివ,మడిచర్ల నాగరాజు,కామన బుల్లి రాజు, ప్రసాద్,బాలాజీ పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించిన టీవీ రామారావు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం పరిశీలించిన నియోజవర్గ జనసేన ఇంచార్జ్ టీవీ రామారావు పట్టణ అధ్యక్షులు డేగల రాము. ఆసుపత్రి సూపర్డెంట్ తో టీవీ రామారావు మాట్లాడుతూ పలు విభాగంలో డాక్టర్లు లేరని ఆర్థోపెడిక్ డాక్టర్ సమయం అయిన రాలేదని ఆసుపత్రి సూపర్నెంట్ ను అడగగా డాక్టర్ల కొరత ఉందని ఆర్థోపెడిక్ డాక్టర్ సెలవులో ఉన్నారని తెలియజేశారు. టీవీ రామారావు డిప్యూటీ డిఎంహెచ్వో కి ఫోన్ చేసి ఆస్పత్రిలో వైద్యులు లేరని సెలవులో ఉన్న వారికి ఇన్చార్జి డాక్టర్లను ఏర్పాటు చేయాలని తెలియజేశారు.












# నమీబియా చేతిలో ఓడితే టోర్నీ నుంచి పాక్ ఔట్

తన చిరకాల ప్రత్యర్థి భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో ఘోర పరాభవం తరువాత టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్ కథ క్లైమాక్స్‌కు చేరుకుంది. ఈరోజు నమీబియాతో జరిగే మ్యాచ్ ఆ జట్టుకు డూ ఆర్ డై లాంటిది. మొన్నటివరకూ పాకిస్థాన్ సూపర్ 8లో చోటు దక్కించుకునే జట్లలో ఒకటిగా పటిష్ట స్థితిలో కనిపించింది. కానీ టీమిండియా చేతిలో ఓటమి ఆ జట్టును తీవ్రంగా దెబ్బకొట్టింది. దీంతో గ్రూప్–ఎ లోని తన చివరి మ్యాచ్‌లో పాక్ తప్పక గెలవాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటోంది. మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుంది. టీ20 ప్రపంచ కప్‌లో ప్రతి గ్రూప్ నుండి లీగ్ స్టేజీ నుంచి 2 జట్లు మాత్రమే సూపర్ 8కు చేరుకుంటాయి. లీగ్ స్టేజీని తొలి 2 స్థానాలతో పూర్తి చేస్తేనే ఆ అవకాశం పాక్‌కు లభిస్తుంది. పాకిస్థాన్ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో భారత్, అమెరికా తర్వాత 3వ స్థానంలో ఉంది. భారత్ 3 మ్యాచ్‌లలో నెగ్గి నేరుగా సూపర్ 8కు అర్హత సాధించగా, అమెరికా 4 పాయింట్లు, మెరుగైన రన్ రేట్ కారణంగా 2వ స్థానంలో ఉంది. నమీబియా చేతిలో ఓడిపోవడం అసాధ్యంగా అనిపించినప్పటికీ, పాకిస్థాన్ నిలకడలేమిని బట్టి చూస్తే ఏదైనా జరగొచ్చు అనిపిస్తుంది. ఈ మ్యాచ్‌లో ఓడిపోతే పాకిస్థాన్ టోర్నమెంట్ నుండి ఇంటిదారి పడుతుంది. అమెరికా సూపర్ 8లో చోటు దక్కించుకుంటుంది. అయితే పాకిస్థాన్ ఎదుర్కొంటున్న జట్టు ఇప్పటికే ఆడిన 3 మ్యాచ్‌లలో ఓడిపోయి గ్రూప్‌లో చివరి స్థానంలో ఉంది. బాబర్ ఆజం, ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్, సైమ్ అయూబ్, కెప్టెన్ సల్మాన్ అలీ ఆగా రాణిస్తేనే పాకిస్థాన్ నెగ్గుతుంది. భారత ఫాస్ట్ బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా జోడీ పాకిస్థాన్ జట్టును 3 వికెట్లకు 13 పరుగులుగా చేసింది. పాకిస్థాన్ మిడిల్ ఆర్డర్ ఎలాంటి ప్రభావం చూపలేదు. నమీబియా కనుక సంచలనం చేస్తే పాక్ ఇంటికి వెళ్లడం ఖాయం. ఫాస్ట్ బౌలర్ షాహీన్ షా అఫ్రిది రెండు ఓవర్లలో 31 పరుగులు ఇచ్చి ఒక వికెట్ మాత్రమే తీశాడు. సైమ్ అయూబ్ రాణించి 3 వికెట్లు తీసి భారత్ టాపార్డర్‌ను కష్టాల్లోకి నెట్టాడు. నమీబియాపై అఫ్రిది వికెట్లు తీయాలి. పవర్ ప్లేలో ఓపెనర్లు ఔట్ చేస్తే పాకిస్థాన్ మ్యాచ్‌పై పట్టు సాధించే అవకాశం ఉంటుంది.పాకిస్థాన్ పవర్‌ప్లే వీక్ నెస్ ఉంది. గత మ్యాచ్‌లో పవర్‌ప్లేలో 4 వికెట్లు కోల్పోయింది. మిడిల్ ఆర్డర్‌లో పదేపదే మార్పులు టీంను దెబ్బతీస్తున్నాయి. నమీబియా వద్ద టాలెంటెడ్ బౌలర్లు ఉన్నారు. టాపార్డర్ ను త్వరగా ఔట్ చేస్తే, పాక్ కోలుకోవడం కష్టమే. ఒక్క విజయంతోనైనా టోర్నీ నుంచి నిష్క్రమించాలని టీం భావిస్తోంది. ఒకవేళ ఆ జట్టు పాకిస్థాన్‌ను తక్కువ స్కోరుకే కట్టడి చేస్తే మరో సంచలనం తప్పదు. భారత్‌పై 4 వికెట్లు తీసిన ఆల్‌రౌండర్, కెప్టెన్ గెర్హార్డ్ ఎరాస్మస్, ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ జెజె స్మిత్ ప్రత్యర్థి జట్టును దెబ్బతీయగలరు. ఓపెనర్ లారెన్ స్టెయిన్‌క్యాంప్ గత మ్యాచ్‌ల్లో రాణించగా, జాన్ నికోలా ఫ్రైలింక్, జాన్ నికోల్ లాఫ్టీ–ఈటన్ నమీబియాకు ఆశాకిరణాలుగా ఉన్నారు.



# యూఏఈపై సౌతాఫ్రికా ఘన విజయం

టీ20 వరల్డ్?కప్? గ్రూప్ దశను సౌతాఫ్రికా అజేయంగా ముగించింది. ఆడిన నాలుగు మ్యాచ్?ల్లోనూ విజయం సాధించింది. తాజాగా యూఏఈతో జరిగిన మ్యాచ్?లో సౌతాఫ్రికా 6 వికెట్ల తేడాతో నెగ్గింది. 123 పరుగుల లక్ష్యాన్ని సఫారీ జట్టు 13.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ర్యాన్ రికిల్?టన్ (30 పరుగులు), డివాల్డ్ బ్రెవిస్ (36 పరుగులు) రాణించారు. యూఏఈ బౌలర్లలో హైదర్ అలీ, మహ్మద్ జవాదుల్లా, మహ్మద్ అర్ఫాన్, మహ్మద్ ఫారుక్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.అంతకుముందు బ్యాటింగ్ చేసిన యూఏఈ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 122 పరుగులు చేసింది. అలీషన్ షరాఫ్ (45 పరుగులు), మహ్మద్ వాసిమ్ (22 పరుగులు) చేశారు. సౌతాఫ్రికా బౌలర్ కార్బిన్ బాష్ అద్భుతంగా ప్రత్యర్థిని కట్టడి చేశాడు. నాలుగు ఓవర్ల కోటాలో కేవలం 12 పరుగులే ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. అన్రీచ్ నోకియా 2, జార్జి లిండే 1 వికెట్ పడగొట్టారు.







## ఆకాశమే హద్దుగా చెలరేగిన సాహిబ్‌జాదా ఫర్హాన్

టీ20 వరల్డ్ కప్ 2026 రసవత్తరంగా సాగుతోంది. నమీబియాతో జరిగిన కీలక పోరులో పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. పసికూన బౌలింగ్‌ను చీల్చి చెండాడుతూ కెరీర్‌లో మొట్టమొదటి అంతర్జాతీయ టీ20 సెంచరీని నమోదు చేశాడు. కేవలం 57 బంతుల్లోనే 11 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో వంద మార్కును అందుకున్న ఫర్హాన్, ఈ క్రమంలో టీమిండియా స్టార్ బ్యాటర్ ఈషాన్ కిషన్‌ను వెనక్కి నెట్టి సరికొత్త రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. మ్యాచ్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన ఫర్హాన్.. చివరి వరకు నాటౌట్‌గా నిలిచి 58 బంతుల్లో 100 పరుగులు పూర్తి చేశాడు. అతని స్ట్రైక్ రేట్ 172.4గా నమోదైంది. గతంలో అతని అత్యుత్తమ స్కోరు 80 పరుగులు కాగా, ఇప్పుడా రికార్డును అధిగమించాడు. ఫర్హాన్‌కు తోడుగా సైమ్ అయూబ్ (41 పరుగులు), కెప్టెన్ సల్మాన్ ఆగా (67 పరుగుల భాగస్వామ్యం), షాదాబ్ ఖాన్ (81 పరుగుల భాగస్వామ్యం) అండగా నిలవడంతో పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 199 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ ఇన్నింగ్స్‌లో బాదిన 4 సిక్సర్లతో ఫర్హాన్ ఒక అరుదైన ఘనత సాధించాడు. ఈ వరల్డ్ కప్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాడిగా నిలిచాడు. ప్రస్తుతం అతని ఖాతాలో 4 మ్యాచ్‌లలో 11 సిక్సర్లు ఉన్నాయి. ఇంతకుముందు 10 సిక్సర్లతో అగ్రస్థానంలో ఉన్న ఈషాన్ కిషన్, షిమ్రాన్ హెట్మెయిర్‌లను అతను రెండో స్థానానికి నెట్టేశాడు. అంతేకాదు, ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలోనూ ఫర్హాన్ టాప్‌లోకి దూసుకొచ్చాడు. 4 మ్యాచ్‌ల్లో 220 పరుగులతో అతను నంబర్ వన్ పొజిషన్‌లో ఉన్నాడు. ఈ రేసులో సౌతాఫ్రికా కెప్టెన్ ఐడెన్ మార్క్రామ్ (178 పరుగులు) రెండో స్థానంలో ఉండగా, టీమిండియా ఓపెనర్ ఈషాన్ కిషన్ 158 పరుగులతో మూడో స్థానంలో ఉన్నాడు. ఫర్హాన్ అద్భుతమైన ఫామ్‌లో ఉండటం పాకిస్థాన్ జట్టుకు పెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది.

# టాప్ 10లోకి దూసు కొచ్చిన ఇషాన్ కిషన్

### ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్? విడుదల

టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ ఇషాన్ కిషన్ టీ20 ర్యాంకింగ్స్?లో టాప్ 10లోకి దూసుకొచ్చాడు. టీ20 వరల్డ్?కప్?లో సంచలన ప్రదర్శనతో అదరగొడుతున్న ఇషాన్, తాజాగా ఐసీసీ విడుదల చేసిన ర్యాకింగ్స్?లో ఏకంగా 17 స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. దీంతో ప్రస్తుతం 732 రేటింగ్స్?తో ఇషాన్ ఎనిమిదో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక అభిషేక్ శర్మ తన అగ్రస్థానాన్ని పదిలంగా ఉంచుకున్నాడు. ఇక యువ ఆటగాడు తిలక్ వర్మ ఒక స్థానం మెరుగుపర్చుకొని నాలుగో ప్లేస్?కు ఎగబాకాడు. టీమ్ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్లేస్?లో ఎలాంటి మార్పు లేదు. అతడు 747 రేటింగ్స్?తో ఆరో స్థానంలో కొనసాగుతున్నాడు. దీంతో టీ20 ర్యాకింగ్స్?లో టాప్ 10లో నలుగురు భారత బ్యాటర్లు ఉన్నారు. మరోవైపు ఇటీవల ఆస్ట్రేలియాపై సెంచరీ బాదిన శ్రీలంక స్టార్ బ్యాటర్ పాథుమ్ నిస్సంక మూడు స్థానాలు ఎగబాకి మూడో ర్యాంక్?కు చేరుకున్నాడు. మరోవైపు భారత యువ సెన్సేషన్ అభిషేక్ శర్మ తన నంబర్ 1 స్థానాన్ని పదిలం చేసుకున్నారు. గత కొన్ని ఇన్నింగ్స్‌ల్లో ఆశించిన స్థాయిలో రాణించకపోయినా.. తన వద్ద ఉన్న 891 రేటింగ్ పాయింట్లతో ప్రపంచ అత్యుత్తమ టీ20 బ్యాటర్‌గా అభిషేక్ శర్మ కొనసాగుతున్నాడు. ఇక టీ20 స్పెషలిస్ట్, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన నిలకడైన ప్రదర్శనతో 6వ స్థానంలో స్థిరంగా ఉండగా.. యువ ఆటగాడు తిలక్ వర్మ ఒక స్థానాన్ని మెరుగుపరుచుకుని 4వ ర్యాంకుకు చేరుకున్నాడు. టాప్–10లో నలుగురు భారత బ్యాటర్లు ఉండటం టీమిండియా బ్యాటింగ్ బలానికి నిదర్శనం.తాజా ర్యాంకింగ్స్‌లో ఇతర దేశాల ఆటగాళ్లలో కూడా భారీ మార్పులు కనిపించాయి. ఇంగ్లండ్‌కు చెందిన ఫిల్ సాల్ట్ రెండో స్థానంలో కొనసాగుతుండగా.. టీ20 ప్రపంచకప్‌లో సెంచరీతో అదరగొట్టిన శ్రీలంక బ్యాటర్ పాతుమ్ నిస్సంకా మూడు స్థానాలు మెరుగుపరుచుకుని మూడో ర్యాంకును కైవసం చేసుకున్నాడు.



# అల్లు, అట్లీల మూవీ రికార్డు

## అనౌన్స్‌మెంట్ సాంగ్‌కు మిలియన్ వ్యూయర్స్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో వస్తున్న భారీ ప్రాజెక్ట్ ఎఎ23. కేవలం ఒక చిన్న అనౌన్స్‌మెంట్ వీడియోతోనే సరికొత్త చరిత్రను సృష్టించింది ఈ కాంబో. అయితే సినిమా కోసం సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఓ పాటను కంపోజ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ పాట ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డును అందుకుంది. ఈ పాటకి ఇన్‌స్టాలో 1 మిలియన్ కంటే ఎక్కువ రీల్స్ అందుకున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దీంతో ఒక ఇండియన్ ఫిల్మ్ అనౌన్స్‌మెంట్ థీమ్  ఈ స్థాయిలో వైరల్ అవ్వడం ఇదే తొలిసారి అని ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ అరుదైన ఘనత సాధించిన సందర్భంగా అల్లు అర్జున్, లోకేష్ కనగరాజ్ కలిసి దిగిన ఫోటో ప్రస్తుతం ఇంటర్నెట్‌లో తెగ చక్కర్లు కొడుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ షూటింగ్ 2026లో ప్రారంభం కానుంది.



### చాలాకాలం రుచి, వాసన శక్తిని కోల్పోయా

### తన అనారోగ్యంపై మమ్ముట్టి తొలిసారి వివరణ

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి తన అనారోగ్యంపై వస్తున్న వార్తలపై తొలిసారి స్పందించాడు. గత ఏడాది జూన్ సమయంలో ఆయన అనారోగ్యానికి గురై దాదాపు నాలుగు నెలల పాటు సినిమాలకు విరామం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఆ సమయంలో తాను ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి తొలిసారిగా మీడియాతో మాట్లాడారు. తాను చాలా కాలం పాటు రుచి, వాసన చూసే శక్తిని కోల్పోయానని, ఇప్పుడి ప్పుడే నెమ్మదిగా ఆ ఇంద్రియ జ్ఞానాన్ని తిరిగి పొందుతున్నానని తెలిపారు. కంటి చూపు, వినికిడితో పాటు శ్వాస తీసుకునేటప్పుడు వాసనను గుర్తించగలగడం కూడా ఒక గొప్ప వరమని, అటువంటి సామర్థ్యాలను కోల్పోయినప్పుడే వాటి విలువ అర్థమవుతుందని ఆయన భావోద్వేగంగా మాట్లాడారు. ముఖ్యంగా వినికిడి శక్తి లేని వారి బాధ వర్ణనాతీతమని, మనం ఇతరుల గొంతును వినగలుగుతున్నాం కాబట్టే వారిని మెల్లగా మాట్లాడమని అడగగలమని, కానీ ఆ సామర్థ్యం లేని వారికి శబ్దాల మధ్య తేడా తెలియదని పేర్కొన్నారు. ప్రస్తుతం మమ్ముట్టి పూర్తి ఆరోగ్యంతో తిరిగి షూటింగ్‌లలో బిజీ అయ్యారు. మహేష్ నారాయణన్ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ బ్జడెట్ చిత్రం 'పేట్రియాట్'. ఈ సినిమా కోసం మమ్ముట్టి ఇటీవలే డబ్బింగ్ పనులను కూడా పూర్తి చేశారు. ఈ సినిమా మలయాళ చిత్ర పరిశ్రమలో ఒక ప్రత్యేక మైలురాయిగా నిలవనుంది. ఎందుకంటే సుమారు 18 ఏళ్ల తర్వాత మమ్ముట్టి, మోహన్ లాల్ కలిసి పూర్తిస్థాయి పాత్రల్లో స్క్రీన్‌ను పంచుకుంటున్నారు. వీరిద్దరితో పాటు విలక్షణ నటుడు ఫహాద్ ఫాజిల్ విలన్‌గా నటిస్తుండటం విశేషం. నయనతార, కుంచాకో బోబన్ ఇతర కీలక పాత్రల్లో కనిపిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 23న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.




# ది కేరళ స్టోరీ సీక్వెల్.. ట్రైలర్ విడుదల

## సంచలనం సృష్టిస్తున్న ట్రైలర్

2023లో బాక్సాఫీస్ వద్ద వివాదాలు సృష్టించిన 'ది కేరళ స్టోరీ' చిత్రానికి సీక్వెల్‌గా 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్' ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 27న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో, తాజాగా చిత్ర యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేయగా.. ఈ ట్రైలర్ సామాజిక మాధ్యమాల్లో పెను దుమారం రేపుతోంది. మొదటి భాగం కంటే ఈ సీక్వెల్ మరింత వివాదాస్పదంగా, అత్యంత తీవ్రమైన అంశాలతో రూపొందినట్లు ట్రైలర్ చూస్తుంటే స్పష్టమవుతోంది. రాబోయే 25 ఏళ్లలో భారత్ ఇస్లామిక్ రాజ్యంగా మారుతుంది అనే వివాదాస్పద డైలాగ్‌తో ఈ ట్రైలర్ ప్రారంభంకాగా.. ఈసారి దర్శకుడు కామాఖ్య నారాయణ్ సింగ్ కథను కేవలం కేరళకే పరిమితం చేయకుండా.. రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో జరుగుతున్నట్లు చెబుతున్న బలవంతపు మత మార్పిడిలు, లవ్ జిహాద్ వంటి అంశాలను ఇందులో చూపించారు. నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా నిర్మించిన ఈ చిత్రంలో గతంలో నటించిన అదా శర్మ స్థానంలో ఉల్కా గుప్తా, అదితి భాటియా, ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రలు పోషించారు. మత మార్పిడికి నిరాకరించిన యువతులను చిత్రహింసలకు గురిచేయడం, బలవంతంగా గొడ్డు మాంసం తినిపించడం వంటి కఠినమైన దృశ్యాలను మేకర్స్ ఈ ట్రైలర్‌లో పొందుపరిచారు. అయితే ఈ ట్రైలర్‌పై కేరళ నెటిజన్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ముఖ్యంగా బలవంతంగా గొడ్డు మాంసం తినిపించే సన్నివేశంపై వారు మండిపడుతున్నారు. కేరళలో బీఫ్‌ను అందరూ ఇష్టంగా తింటారని, ఎవరికీ బలవంతంగా తినిపించాల్సిన అవసరం లేదని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మరోవైపు, ఈ సినిమా సమాజంలోని చేదు నిజాలను ధైర్యంగా చూపిస్తోందని మరికొందరు సమర్థిస్తున్నారు.



### నాకు శక్తి..ప్రేణ అన్నీ సురేఖయే

### భార్య పుట్టిన రోజు చిరు ఎమోషనల్ పోస్ట్

మెగాస్టార్ చిరంజీవి తన సతీమణి సురేఖ పుట్టినరోజు మరియు వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్‌ను పంచుకున్నారు. తన సినీ ప్రయాణంలోనే కాకుండా, జీవిత ప్రయాణంలోనూ తనకు అండగా నిలిచిన సురేఖపై తనకున్న అపారమైన ప్రేమాభిమానాలను ఆయన ఈ సందర్భంగా చాటుకున్నారు. 1980 ఫిబ్రవరి 20న వివాహం చేసుకున్న ఈ జంట త్వరలోనే 46వ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకోనుండగా, సురేఖ తన విజయాల వెనుక ఉన్న అసలు శక్తి అని చిరంజీవి కొనియాడారు. తన ప్రతి అడుగులో వెంట నడిచిన సురేఖకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమె తమ కుటుంబానికి కేంద్రబిందువని, అందరినీ ప్రేమానురాగాలతో ఒక్కటిగా ఉంచే శక్తి ఆమెకే ఉందని చిరంజీవి పేర్కొన్నారు. తన కుటుంబ సభ్యులను సొంతవారిగా భావించి, తల్లిదండ్రులకు కన్నకూతురిగా మారిపోయిన తీరును ఆయన గుర్తు చేసుకున్నారు. తన సక్సెస్ గురించి ఎవరైనా అడిగితే అది కేవలం తన టాలెంట్ వల్లనో, కష్టం వల్లనో వచ్చినది కాదని, అది పూర్తిగా సురేఖ వల్లే సాధ్యమైందని చిరంజీవి స్పష్టం చేశారు. ఇంటి బాధ్యతలన్నింటినీ ఆమె భుజాన వేసుకోవడం వల్లే తాను ఎటువంటి ఆందోళన లేకుండా వృత్తిపై దృష్టి పెట్టగలిగానని, ఏ సంక్షోభంలోనైనా తమను కలిపి ఉంచే బలం ఆమె అని ఆయన ఎమోషనల్ అయ్యారు. 'నేను ఈ రోజు ఇలా ఉన్నానంటే దానికి కారణం నువ్వే' అంటూ తన మనసులోని మాటను హృద్యంగా పంచుకున్న ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. మెగా అభిమానులు, సినీ ప్రముఖులు సురేఖ కొణిదెల గారికి పెద్ద ఎత్తున పుట్టినరోజు మరియు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.